RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :293 బుధవారం , ఫిబ్రవరి 18, 2026, పేజీలు -20 వెల :5/-

## డబ్బు వెదజల్లినంత మాత్రాన రాజకీయాలు చెల్లవు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మా కోరం సభ్యులు లొంగలేదు: ఎంపీ చామల. జనగామ ఛైర్మన్ అభ్యర్థిని గెలిపించినందుకు రుణపడి ఉన్నా. డబ్బు వెదజల్లినంత మాత్రాన రాజకీయాలు చెల్లవు.

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్



- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సిఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళు తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. -మిగతా 2లో

## లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సిఎం చర్చలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని 2

# వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్



## పది మున్సిపాలిటీల్లో హస్తం హవా
## అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ -మిగతా 2లో




## రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదు

-తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం కావడంపై కంటతడి
-అప్రజాస్వామికంగా మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారని ఆరోపణ
-కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలన్న ఎర్రబెల్లి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తొర్రూరులో జరిగిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక తీరును చూశాక రాజకీయాల్లో ఉండాలా, వద్దా -మిగతా 2లో



## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

-కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు
-కేబినేట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్



బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం -మిగతా 2లో

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

2



## తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త



రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంట ముందుగా సెలవు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు
తెలంగాణలో ఉర్దూ పాఠశాలల సమయాల్లో మార్పులు
అత్యవసర సేవలు మినహా అందరికీ వర్తింపు
ప్రార్థనల కోసం ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటు కల్పించింది. విధులకు గంట ముందుగా హాజరయ్యేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ 2

## కేసీఆర్‌ది ఏ జాతి అంటావా.. ఇదే మా జాతి


-కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య
-మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్
-సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



## కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
కోర్టుకు పాస్ పోర్టు సరెండర్
విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, 12




## టీఎస్ఎస్పీడీసీఎల్‌కు రూ.15 కోట్లు డిపాజిట్ చేయండి..

-గీతం పిటిషన్ పై కీలక ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు
-ఉభయ పక్షాల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
-గీతం ఒక విద్యాసంస్థ అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నామన్న సుప్రీంకోర్టు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎస్‌పీడీసీఎల్), గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) మధ్య కొనసాగుతున్న విద్యుత్ బకాయిల వివాదంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గీతం విద్యాసంస్థ నాలుగు వారాల్లోగా మిగతా 2లో

## 101 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్టు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేర్లింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది -మిగతా 12లో

## హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం..

### టిప్పర్ కిందపడి విద్యార్థి మృతి

-నాదర్‌గుల్ నుంచి కాలేజీకి బైక్ పై వెళుతుండగా దుర్ఘటన
-టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన విద్యార్థి
-కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 12






## గంజాయితో మహాశివుడికి అపచారం

దుండగుల దుందుడుకు చర్యలపై సిపి ఆగ్రహం
తక్షణ చర్యలకు సజ్జన్నార్ ఆదేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించబోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. -మిగతా 2లో

## రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదు: ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీరు

-మొదటి పేజీ తరువాయి : తొర్రూరులో 16 వార్డులకు గాను 9 బీఆర్ఎస్, 7 కాంగ్రెస్ గెలుచుకున్నాయి. ఎక్స్అఫీషియో ఓట్లతో కలిపి రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. దీంతో లాటరీ తీయడంతో కాంగ్రెస్ రెండో వార్డు కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ చైర్మన్ అయ్యారు. చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తొర్రూరులో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఓ సమయంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ మున్సిపాలిటీని దక్కించుకుంది. తొర్రూరు మున్సిపాలిటీని కోల్పోవడంతో ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. రేయింబవళ్లు పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలని రోదిస్తూ అక్కడున్న పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల తీరు సరిగ్గా లేదని అన్నారు. ఇంత అరాచకంగా ఎన్నికలు నిర్వహించడమేమిటని ప్రశ్నించారు. కార్యకర్తలు తెగించి పోరాడారని అన్నారు. పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా పని చేశారని అసహనం వ్యక్తం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత దగా, మోసం చూడలేదని కన్నీరు పెట్టుకున్నారు. ఎన్నిక అప్రజాస్వామికంగా నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి చూస్తుంటే రాజకీయాల్లో ఉండాలో, వద్దో కూడా అర్థం కావడం లేదని అన్నారు. తొర్రూరు ప్రజలు తమకు పట్టం కడితే ఈ ప్రభుత్వం అన్యాయంగా మున్సిపాలిటీని దక్కించుకుందని అన్నారు. తనను, తన భార్యను అన్యాయంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొర్రూరులోని తన కార్యాలయానికి కూడా వెళ్లనీయడం లేదని ఆరోపించారు. విప్ జారీ చేయకుండా అన్యాయంగా అరెస్టు చేశారని అన్నారు.

## 19న ఢిల్లీకి సిఎం రేవంత్ బృందం

-మొదటి పేజీ తరువాయి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## టీఎస్ఎస్పీడీసీఎల్‌కు రూ.15 కోట్లు డిపాజిట్ చేయండి..

-మొదటి పేజీ తరువాయి : గీతం విద్యాసంస్థ నాలుగు వారాల్లోగా రూ.15 కోట్లను విద్యుత్ సంస్థ వద్ద డిపాజిట్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉభయ పక్షాల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం పేర్కొంది. గీతం ఒక విద్యాసంస్థ అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకే తాత్కాలిక వెసులుబాటు కల్పిస్తున్నామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వీబీసీ ఫెర్రో అలాయ్స్ సంస్థ చెల్లించాల్సిన రూ.118 కోట్ల విద్యుత్ బకాయిలను, ఆ సంస్థతో సంబంధం ఉన్న గీతం చెల్లించాలని టీఎస్ఎస్పీడీసీఎల్ నోటీసులు జారీ చేసింది. బకాయిలు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని కూడా హెచ్చరించింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా.. వివాదం పరిష్కారం అయ్యే వరకు రూ.54 కోట్లు చెల్లించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులను గీతం యాజమాన్యం ఈ నెల 5న సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల్‌లతో కూడిన ధర్మాసనం నిన్న ఈ పిటిషన్‌ను విచారించింది. తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండానే టీఎస్ఎస్పీడీసీఎల్ నోటీసులు జారీ చేసిందని గీతం వాదించింది. వాదనలు పరిశీలించిన ధర్మాసనం.. గీతం సంస్థ నాలుగు వారాల్లో రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశిస్తూ, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ప్రధాన రిట్ పిటిషన్‌ను త్వరితగతిన విచారించి పరిష్కరించాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. ఈ కేసుకు సంబంధించిన స్పెషల్ లీవ్ పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధ పిటిషన్లపై విచారణను ముగించింది.

## గంజాయితో మహాశివుడికి అపచారం

విషయాన్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం..

-మొదటి పేజీ తరువాయి : హైదరాబాద్‌లో విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందాడు. నాదర్‌గుల్ నుంచి కాలేజీకి ద్విచక్ర వాహనంపై వెళు తున్న విద్యార్థి ప్రమాదవశాత్తు టిప్పర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని నాదర్‌గుల్ నివాసి వర్ధన్‌గా గుర్తించారు. వర్ధన్ బాలాపూర్‌లోని ఒక ప్రైవేటు కాలేజీలో ఐటీఐ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ద్విచక్ర వాహనంపై కాలేజీకి వెళుతుండగా టిప్పర్, ఆటో మధ్యలో నుంచి వాటిని దాటే ప్రయత్నంలో టిప్పర్ ముందు చక్రం కిందపడి మృతి చెందాడు. వర్ధన్ టిప్పర్‌ను దాటుదామనుకున్న సమయంలో ఆటో నిలబడి ఉంది. కానీ అంతలోనే ఆటో కదలడంతో బైక్‌ను కొద్దిగా టిప్పర్ వైపు తిప్పడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

-మొదటి పేజీ తరువాయి :ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఏఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

-మొదటి పేజీ తరువాయి :హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఏఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్‌డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

## వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్

-మొదటి పేజీ తరువాయి :

తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుందేటి రాజకుమారి వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌లోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు. అయితే, అన్నారం రోడ్డు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం తెలుపడంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఆమె అత్త ఝాన్సీరెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగారు. మాజీ మంత్రి దయాకర్‌రావును అడ్డుకోవడమేంటని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకునే క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఒకే ఓటును రెండుచోట్ల వినియోగించొద్దని అంటూ ఖమ్మం -వరంగల్ జాతీయ రహదారిపై కారుకు అడ్డంగా బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టి, ఎంపీని అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో దయాకర్‌రావు పీఏ భాసర్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారు. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఆయనను రక్షించారు. విషయం తెలుసుకున్న దయాకర్‌రావు మున్సిపల్ కార్యాలయం సమీపంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తన 45 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

-మొదటి పేజీ తరువాయి :రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

-మొదటి పేజీ తరువాయి : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటు కల్పించింది. విధులకు గంట ముందుగా హాజరయ్యేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే తరహా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారం ఒక మెమో జారీ చేశారు. దీని ప్రకారం, ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, బోర్డులు/కార్పొరేషన్ల ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకు కార్యాలయాల నుంచి వెళ్ళిపోవచ్చు. అత్యవసర సేవలు అవసరమైనప్పుడు మినహా ఈ వెసులుబాటు వర్తిస్తుంది. మరోవైపు, తెలంగాణలో ఉర్దూ మీడియం పాఠశాలల సమయాల్లో కూడా మార్పులు చేశారు. ఉర్దూ మీడియం పాఠశాలలు, డైట్ కాలేజీలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పనిచేస్తాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఇప్పటికే ఈ వెసులుబాటు కల్పించింది. ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు ముస్లిం ఉద్యోగులు గంట ముందుగా వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ విభాగాలు, గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఇది వర్తిస్తుందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ గతంలోనే తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పష్టం చేశాయి.

# కేసీఆర్‌ది ఏ జాతి అంటావా.. ఇదే మా జాతి

-మొదటి పేజీ తరువాయి :బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు. “సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు. నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు” అని కేటీఆర్ ధ్వజమెత్తారు. “కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను. ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది” అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

# పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక )



ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు
- నీలోజిపల్లి సర్పంచ్: మొక్క నాటిన అనుముల భాస్కర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ (హరిత సేన) పిలుపు మేరకు, గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ జెడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా, 'హరిత హారం' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణకు గొప్ప పునాది వేశారని కొనియాడారు. వారి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలుపుతూ, కేసీఆర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17.




కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం సందర్భంగా వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు తేల్ల రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ అభివృద్ధి ప్రదాత తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కోటగిరి మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయుఆరోగ్యాలతో సుఖసంతోలతో ఎల్లవేళలా నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని దేవుని వేడుకున్నారు. రాబోయే రెండున్నర సంవత్సరంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని కొనియాడారు. ప్రజల గుండెల్లో ఎల్లవేళలా గుర్తుండే పోయే విధంగా ముద్ర వేసుకున్న మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు 10 సంవత్సరంలో పేద కుటుంబాలకు పార్టీ కార్యకర్తలకు ఎంతగానో అభివృద్ధి చేశాయన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలతో పాటు మహిళలకు కేసీఆర్ కిట్టు రైతులకు రైతుబంధు ఒంటరి మహిళ పింఛను గ్రామ గ్రామాన మిషన్ భగీరథ నీటి సరఫరా ఆయన చేసిన పథకాలే ప్రజలు గుర్తుపెట్టుకుంటున్నారన్నారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నాయకులు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరే కిషన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి ఫారుక్ నజీర్ చిన్న అరవింద్ శంకర్ గౌడ్ గంగా ప్రసాద్ గౌడ్ అరుణ్ గౌడ్ గగన్ దేవేందర్ పాల గంగారాం ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

- చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవ ఎన్నిక

కోదాడ : ఫిబ్రవరి 16(తెలంగాణ పత్రిక)





కోదాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల పర్వం సోమవారం లాంఛనంగా ముగిసింది. అంచనాల ప్రకారమే కోదాడ పురపాలక పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, మహమ్మద్ ఖాజా ఎజాసుద్దీన్ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు .డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం అని నూతన చైర్‌పర్సన్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు రోజులు అల్పాహార పంపిణీ కార్యక్రమం విజయవంతం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక



వేములవాడలోని హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు రెండు రోజులు అల్పాహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అల్పాహారం వాటర్ బాటిల్స్ అందించారు. ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ అల్పాహార పంపిణీ కార్యక్రమానికి మాకు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఇలాగే మీ సహాయ సహకారాలతో ఇంకా మునుముందు సేవా కార్యక్రమాలు చేపడతామని సమాజ సేవలో మా వంతుగా సేవ చేస్తున్నామని అందరం సమాజ హితం కోసం పనిచేయాలని ఈ సందర్భంగా హరిహర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

## ప్రమాదకరంగా మారుతున్న రహదారుల ప్రక్కన వ్యవసాయ బావులు

- అధికారులు స్పందించి వెంటనే పూడ్చివేయాలి


సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల పలు గ్రామాలకు సంబంధించి రహదారుల ప్రక్కనే అనుకుని వ్యవసాయ బావులు ఉండడంవల్ల ఎప్పుడు, ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు , అధికారులు రోడ్డుకు ఆనుకొని ఉన్న బావుల రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడి చొరవతీసుకొని, అలాగే గ్రామాల నడ్డి బొడ్డునఉన్న బావుల ను కూడా పరిగణ లకు తీసుకొని, నష్టపోతున్నటువంటి ఆ వ్యవసాయ బావి రైతులకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ద్వారా, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన రహదారుల ప్రక్కన బావులను గుర్తించి పూడ్చివేయాలని మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా పాలకులకు , అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

## కరీంనగర్ నూతన మేయర్ ని సన్మానించిన నీలోజుపల్లి గ్రామస్తులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నూతనంగా కరీంనగర్ మేయర్‌గా ఎన్ను కోబడిన కోలగాని శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. గ్రామంలోని పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పూల మాలలు వేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, శ్రీనివాస్ ఎన్నిక కరీంనగర్ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని సమర్థవంతంగా పరిష్కరించే నాయకత్వం ఆయనదని కొనియాడారు.మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్య వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యకర్తలు మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన శ్రీనివాస్ మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి భవిష్యత్తులో కీలక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన నిరంతరం ముందుండాలని, పార్టీకి మరింత ప్రతిష్ట తీసుకురావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఆవుల లక్ష్మారెడ్డి జనగాం లక్ష్మణ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ఉపాధి కోసం దరఖాస్తుల ఆహ్వానం




నర్సంపేట ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలో ఫిబ్రవరి 20 న శుక్రవారం జరగబోయే జాబ్ మేళాకు ఉ:10 గంటలకు అందరు అన్ని గ్రామాల యువత హాజరై ఉచిత శిక్షణ మరియు ఉపాధి కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. దుగ్గొండి మండల్ అన్ని గ్రామాల యువతకు మన EGMM`DDU`GKY దీన్ దయాల్ గ్రామీణ్ ఉపాధ్యాయ కౌశల్ యోజన పథకం కింద ఇంటర్ పాస్/ పేలు మరియు డిగ్రీ పాస్ /పేల్ అయి ఖాళీగా ఉన్న విద్యార్థులకు మరియు నిరుపేద కుటుంబాలకు ఇది ఒక మంచి అవకాశం అన్నారు. దీనిలో మూడు నెలల శిక్షణలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, రెండు జతల బట్టలు, ట్రైనింగ్ బ్యాగ్ తో మార్చెంట్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ అనే కోర్స్ పై శిక్షణ ఇచ్చి జాబ్ కల్పించబడును. పూర్తి వివరాలకు జరిగే జాబ్ మేళాకి హాజర్ అయి వచ్చే ముందు టెన్త్ ,ఇంటర్, డిగ్రీ,నివాసం,క్యాస్ట్, ఇన్కమ్, 5పాస్ ఫోటో లతో హాజర్ కావాలని తెలుపుతూ DDU`GKY' సత్యం టెక్నికల్ ఎడ్యుకేషనల్ సొసైటీ' ఇంచార్జ్ యాదగిరి తెలిపారు వివరాలకు 9440578136

## సమగ్ర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగాలి ఎమ్మెల్యే జారె



ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మహమ్మద్ రెహాన బేగం భర్త కమల్ పాషా సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నా రావు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, నాల్గవ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, అయిదవ వార్డు కౌన్సిలర్ హకీమ్, పదహారవ వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీను, బజాజ్ షోరూమ్ మేనేజర్ పాషా, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతి నిధులకు అభినందనలు తెలియజేసి సత్తుపల్లి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ప్రజలకు పారదర్శక పాలన అందిస్తూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెటు ట్కోవాలని ఆకాంక్షించారు.

## మండలంలో కేసిఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక)

తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో మంగపేట కస్తూరి బాయ్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసిన మంగపేట మండల కమిటీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,ఈ కార్యక్రమంలో తోట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, బడిశా నాగరమేష్, కాడబోయిన నరేందర్,జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహా రావు, కోరం రాంమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు,ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, యాగ్గడి అర్జున్,పొదెం రాంబాబు, మునిగేలా సాంబులు, , పార్టీ సీనియర్ నాయకులు, మాలికంఠ శంకర్, పబ్బోజు సత్యనారాయణ, చల్లగు రుగుల తిరుపతి, పంజాల సత్యం, బుట్టో,మాడి శోభన్, పూజారి శ్రీనివాస్, మూగల రమేష్, మాటూరి ఏడుకొండలు, రావుల కేశవులు, యూత్ నాయకులు, నిమ్మగడ్డ ప్రవీణ్, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్,కొమరం చంటి ,సుంకోజ్ ప్రశాంత్,సుధీర్, రమేష్,నరేష్, రాకేష్,రామకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ వారియర్స్ మునిగేలా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్‌గా నార్లపాటి దివాకర్ ప్రమాణ స్వీకారం



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో 22వ వార్డు నుండి విజయం సాధించిన నార్లపాటి దివాకర్ సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్య క్రమంలో అధికారికంగా కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా దివాకర్ ప్రజలకు సేవ చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్వారి గూడెం సర్పంచ్ కూరం అర్జున్ రావు, చిన్న శెట్టి యుగంధర్, రాయల్ నాగేశ్వరావు, తాటిరాము, నందిగాం గౌతం తదితరులు పాల్గొని నూతన కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా నూతన కౌన్సిలర్ పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/02/26



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రదాత గౌరవనీయ కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి జన్మదిన వేడుకలు ఐజ పట్టణ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారి నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారు మాట్లాడుతూ.. "కేసీఆర్ గారి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని" కొనియాడారు. కేసీఆర్ గారి దార్శనికతతో కూడిన పరిపాలన కోసం నేడు ప్రజలందరూ మళ్ళీ ఎదురు చూస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న వారు: ఈ వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, అబ్బాయి వెంకట్రాములు , బి ఆర్ ఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ పల్లయ్య , మాస్టర్ మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్లు, మహేశ్వరి వెంకన్న , సరోజ, ఎరుకలి శివ, డాక్టర్ కృష్ణ, నరసమ్మ రఘు , మరియు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ గారి మిత్ర బృందం, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.

## అశ్వారావుపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

– జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తాటి

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కాసాని చంద్రమోహన్ నాగ శేష పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులకు, నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు సహకరించిన మీడియా మిత్రులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసి, బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకు ధైర్యం చెప్పి, రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం ఓడిపోయారని నిరాశ పడకుండా ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఇప్పుడు రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరపు వెంకన్న బాబు , బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సున్నం నాగమణి ,వగ్గేలా పూజా, భూక్య ప్రసాద్ , కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్ , భూక్య ఉదయ జ్యోతి , నాయకులు మాజీ జెడ్పీటీసి జూపల్లి రమణారావు , మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి ,మాజీ జడ్పీటీసీ అంకిత మల్లికార్జున రావు , మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ , సంకా ప్రసాద్ , సత్యవరపు సంపూర్ణ , యూ.ఎస్ ప్రకాష్ , ఆరేపల్లి గోవింద్ , ఆరెపల్లి రాంబాబు అభిమానులు బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

– పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఫ్రూట్స్ పంచిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 17



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్పార్టీ అధినేత లికల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లి 72వ జన్మదిన వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి.. సాధించి 10 ఏండ్ల పాటు అభివృద్ధి పాదంలో రాష్ట్రాన్ని నడిపించి... దేశానికే ఆదర్శంగా నిలిపారని.2ఏండ్ల తరువాత మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని... భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,జలగం వాసు, చీకట్ రామారావు,రావుల శ్రీను, అబ్దుల్ జిన్నా, తుమ్మల లక్ష్మణ్ రావు,గాజుబోయిన ఎసుబాబు,తాటి పోతురాజు, సోడెం గంగరాజు,యూత్ అధ్యక్షులు మండవ సత్య,యార్లగడ్డ శ్రీను, కాసిని శ్రీను, మహేశ్, మద్దెల పుల్లారావు, నాగరాజు, ప్రసాద్, నరేంద్ర, రవి, రామకృష్ణ, రాజారావు, పసుమర్తి రాంబద్రం, వార్డ్ మెంబర్లు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీ నారాయణ,ఏడుకొండలు,మీడియం సురేష్, పాయం ప్రవీణ్, కోర్స వెంకటేష్,మధు,ఇప్ప శేషాద్రి, భూక్యా రాజు, కిస్త సత్తి, పానుగంటి లోకేష్,పోలారావు,తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అన్నపురెడ్డిపల్లి మండల బి.ఆర్.ఎస్ నాయకులు

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కెసిఆర్ చిత్రపటానికి పూలమాలను వేసి కేక్ కట్ చేసిన మిఠాయిలు పంచి జన్మదిన వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గం నాయకురాలు మరియు అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేష కృషి చేసిన పోరాట యోధుడు కేసీఆర్ వారిని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా సేవలు అందించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు భూపతి రావు పరస మాధవ్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అప్పారావు, పెంట్లం సర్పంచ్ కారం శివ, వైస్ సర్పంచ్ తేజవాత్ వస్రం, మాజీ సర్పంచ్ సున్నం చిరంజీవి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,చల్లా రాంబాబు, పెదగొంద పుల్లారావు నాయకులు పాల్గొన్నారు.



## బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక

– చదువుతోపాటు క్రీడలు అవసరం

– ఎండి. సలీం షరీఫ్, కోదాడ మండల విద్యాధికారి

కోదాడ : ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)



పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ విద్యార్థులు సీఎం కప్ క్రీడలలో జిల్లా స్థాయిలో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు తమకు అభిరుచి కలిగిన అన్ని రంగాలలో ప్రతిభను చాటాలని, క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యం అభివృద్ధికి దోహదం చేస్తాయి. విద్యార్థులు పాఠశాల కీర్తి ప్రతిష్టలను అన్ని రంగాలలో ఇను మడింపజేయాలని, పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత ఫలితాలు సాధించాలని కోరారు. సీఎం కప్ క్రీడలు జిల్లా స్థాయి పోటీలలో షాట్ పుట్ విభాగంలో ఎస్ కె సాదిక్ ప్రథమ స్థానం, ఎస్. ధర్మ తేజ ద్వితీయ స్థానం, వాలీబాల్ విభాగంలో ఎం .అజయ్ రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిన సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్ ,మెమొంటో అందించి అభినందించి, రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్ కుమార్, రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డుల తనిఖీకి దరఖాస్తు

**- భిక్కనూరు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు**


**- 5 ఏళ్ల నిధుల వివరాలు కోరుతూ ఆర్టిఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్ వినతి**

**భిక్కనూరు ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

భిక్కనూరు మండలం కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదేళు ్లగా వచ్చిన ఇ పంచాయతీ నిధుల వివరాలను వెల్లడించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం ప్రతినిధి బూర్ల శ్రావణ్ కుమార్ మంగళవారం అధికారులకు వినతి పత్రం అందజేశారు.

రికార్డుల పరిశీలనకు సెక్షన్ 2(జె) కింద విన్నపం

సమాచార హక్కు చట్టం-2005లోని సెక్షన్ 2(జె) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డులను తనిఖీ చేసే అధికారం ప్రతి భారతపౌరునికి ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలంలో మండల కార్యాలయానికి వచ్చిన ఇ పంచాయతీ నగదు,వాటి వినియోగం,మరియు చేపట్టిన పనుల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజాస్వామ్య సాధికారత సాదించాలంటే గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండటం ఎంతో ముఖ్యం అని అప్పుడే పారదర్శకమైన పాలన సాధ్యమవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేసారు. ముఖ్యంగా ప్రభుత్వ నిధులు ఏ విధంగా ఖర్చవుతున్నాయో తెలుసుకోవడం ప్రజల ప్రాథమిక హక్కు అలా తెలుసుకోవడం ద్వారా నిధులు పూర్తి పారదర్శకంగా వినియోగపడేలా అవుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేసారు. సెక్షన్ 2(జె) ద్వారా రికార్డులను నేరుగా పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు.ప్రభుత్వ కార్యాలయాల్లో



అవినీతికి తావులేకుండా, నిధుల వినియోగం పక్కాగా జరగాలంటే చైతన్య వంతులైన పౌరులు ఆర్టిఐ చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలని తమ గ్రామంలో నిధులు పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగేలా చూసుకోవాలి అని అలాగే ప్రభుత్వాల నిధులు సద్వినియోగం జరిగేలా చూసుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు.

# చైర్మన్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్

**- సమాన బలం.. తలపడ్డ రాజకీయ సమీకరణలు**

**- లక్కీ డ్రా ద్వారా నిర్ణయించిన అధికారులు**

**- చైర్మన్ గా తూనాం శ్రావణ్, వైస్ చైర్మన్ గా సోమ రజిని రాజశేఖర్**

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**



మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక రాజకీయ ఉత్కంఠ నడుమ అనూహ్య మలుపు తిరిగి లక్కీ డ్రా ద్వారా నిర్ణయమైంది. మొత్తం 16 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో ఒకవైపు ప్రధాన ప్రాంతీయ పార్టీ 9 వార్డులు గెలుచుకోగా, మరోవైపు నేషనల్ కాంగ్రెస్ పార్టీ 7 వార్డులను దక్కించుకుని పోటీలో నిలిచింది. అయితే ఎక్స్ఆఫిషియో ఓట్లు కీలకంగా మారి రెండు ఓట్లు కాంగ్రెస్ వైపు చేరడంతో ఇరు పక్షాల బలం సమానంగా నిలిచింది. సంఖ్యాబలం తేల్చలేని పరిస్థితి ఏర్పడడంతో ఎన్నికల అధికారులు చట్టపరమైన నిబంధనల ప్రకారం లక్కీ డ్రా విధానాన్ని అమలు చేశారు. దీంతో పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో రెండో వార్డు అభ్యర్థి తూణం శ్రావణ్ పేరు రావడంతో ఆయన మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై పీఠాన్ని కైవసం చేసుకోగా, వైస్ చైర్మన్‌గా సోమ రజిని రాజశేఖర్ ఎంపికయ్యారు. డ్రా ఫలితం వెలువడిన వెంటనే పట్టణంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫలితంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రత్యర్థి శ్రేణులు నిరసనలకు సిద్ధమవు తున్నట్లు సమాచారం రావడంతో ఉద్రిక్తత నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ధర్నాలు, రాస్తారోకోలు జరిగే అవకాశం ఉందన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమవుతుండగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాన బలం, ఎక్స్ఆఫిషియో ఓట్ల ప్రభావం, చివరికి అదృష్టం నిర్ణయించిన ఫలితం ఈ పరిణామం స్థానిక రాజకీయా ల్లో తీవ్ర చర్చకు దారితీస్తూ మున్సిపల్ పాలనలో కొత్త రాజకీయ సమీకరణాల కు నాంది పలికిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా శమీర్ ఎన్నిక

**- భిక్కనూరు మండల కేంద్రంలో ఘనంగా సన్మానం**

**- కామారెడ్డి జిల్లా ఖ్యాతిని పెంచుతానని శమీర్ వెల్లడి**

**భిక్కనూరు ఫిబ్రవరి17 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ శమీర్ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు.ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారు.గ్రామీణ స్థాయినుండి రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తోటి ఫోటోగ్రాఫర్ల ఘన సన్మానం శమీర్ నియామకం పై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని తోటి ఫోటోగ్రాఫర్లు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సహచర మిత్రులు లింబాద్రి మాట్లాడుతూ,శమీర్ కష్టపడే తత్వం మరియు వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావమే ఆయనను ఈ స్థాయికి చేర్చాయని కొనియాడారు.

కామారెడ్డి జిల్లా గర్వించేలా పనిచేస్తా: శమీర్

సన్మాన గ్రహీత శమీర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లా ఖ్యాతి పదిలంగా కాపాడుతానని కామారెడ్డి జిల్లాలో ఫోటోగ్రఫీ రంగానికి ఉన్న మంచి పేరు,తోటి కళాకారుల సహకారం వలనే తనకు ఈ గౌరవం దక్కిందని ఆయన



అభిప్రాయపడ్డారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రతిష్టను చాటేలా,ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫోటోగ్రాఫర్లు బత్తుల బిక్షపతి, ఉప్పరి లింబాద్రి, ఆసం రాజేందర్, లక్కర్స్ నర్సింలు, రామగళ్ళ బాబు, బుర్ల శ్రావణ్ కుమార్ స్నేహితులు పాల్గొని శమీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పొరేషన్ పాలక మండలికి శుభాకాంక్షలు

**- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలి**

**- అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తాం**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17**

నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పొరేషన్ పాలక వర్గానికి సిపిఎం జిల్లా కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రకటన విడుదల చేశారు. తొలి కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం ప్రజలు ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటు కావడం అందరూ కొత్తగా ఎన్నిక కావడం వలన పరిపాలన అవగాహన రావడానికి సమయం పడుతుందని,అందుకని రాజకీయ పార్టీలు,మేధావులు నూతన పాలక వర్గానికి అవసరమైన సలహాలు, సహకారాలు అందించాలని కోరారు. పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలతో పాటు కార్పొరేషన్లో భాగమైన సుజాత నగర్ ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకమైన పాలన



అందించాలని కోరారు. కార్పొరేషన్ లో జరిగే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమానికైనా సిపిఎం సహకారం ఉంటుందని అన్నారు. అదే సమయంలో ప్రజలకు నష్టం చేసే అంశాల పట్ల ప్రశ్నిస్తామని అన్నారు.నూతన కార్పొరేషన్ లో సిపిఎంకు ప్రాతినిధ్యం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చే విధంగా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అవకాశాన్ని ఉపయోగిస్తామని తెలిపారు.

## తెలంగాణ జాతి పీత కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగ రైకోడు



**(తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్: ఫిబ్రవరి17న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు రైకోడ్ మండలంలో పార్టీ కార్యకర్తలు అందరూ కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విఠల్ గారు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లూర్ శంకర్ గారు, కాశీ బసవరాజ్ పటేల్ గారు సర్పంచ్, మైబు పటేల్ గారు, నరేష్ కుమార్ శంషుద్దీన్పూర్ సర్పంచ్ గారు, మెట్లకుంట సంగమేశ్వర పటేల్ గారు, రైకోడ్ సర్పంచ్ తుకారం గారు, మండల యూత్ అధ్యక్షులు ముదిరాజ్ అంజి గారు, వివిధ గ్రామాల సర్పంచ్లు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గోదావరి నదిలో మృతదేహం లభ్యం


**మంగపేట,ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక)**



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం ఇంటెక్ వెల్ గోదావరి నదిలో తేలుతున్న మృతదేహాన్ని మంగళవారం ఉదయం చేపల వేటకు వెళ్లిన కొందరు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసినట్లు తెలిపారు మృతదేహం రైస్ మిల్ బజారులో నివాసముంటున్న జాన చుక్కమ్మ కుమారుడు జాన రవి గా గుర్తించినట్లు స్థానికులు బంధువులు తెలిపారు.

## మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు కు ప్రముఖుల అభినందనలు.

**- మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి వన్నె తేవాలి**



**కోదాడ: ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)**

కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును కోదాడ పట్టణ ప్రముఖులు పలువురు మంగళవారం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ మాజీ మండల అధ్యక్షులు సాముల శివారెడ్డి మాట్లాడుతూ అపార రాజకీయ అనుభవం ఉన్న ఎర్నేని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో చైర్మన్ పదవి వరించిందన్నారు.వారి సహాయ సహకారాలతో కోదాడ మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతా రామయ్య, పారి శ్రామిక వేత్త గంట సత్యనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగా రావు, పోటు రంగారావు, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, మునిసిపల్ డీఈ తదితరులు ఉన్నారు.

## వెళ్తున్నాం భీమన్నా.. మళ్లొస్తాం రాజన్నా

**- వేములవాడలో ముగిసిన మహా శివరాత్రి జాతర**

**వేములవాడ, ఫిబ్రవరి, 17 తెలంగాణ పత్రిక.**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన మహా శివరాత్రి జాతర ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్న భక్తులు “వెళ్తున్నాం భీమన్నా.. మళ్లొస్తాం రాజన్నా” అంటూ భక్తి భావంతో స్వామివారికి వీడ్కోలు పలుకుతూ తమ స్వస్థలాలకు బయలుదేరారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జాతర విజయ వంతంగా ముగియడంతో ఆలయ అధికారులు, అర్చకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## కరాటె మాస్టర్ మన్నన్‌కు శిష్యుల సత్కారం



వేములవాడ, ఫిబ్రవరి, 17, తెలంగాణ పత్రిక.

వేములవాడలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గత 35 సంవత్సరాలుగా వేల మందికి కరాటే శిక్షణను ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దిన మన్నాన్ మాస్టర్ ను వారి యొక్క సీనియర్ బ్లాక్ బెల్ట్ శిష్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి శిష్యులు సీనియర్ బ్లాక్ బెల్ట్ , జె జె ఎస్ వ్యవస్థాపకులు కొమురవెల్లి భూమేశ్ మాట్లాడుతూ కరాటే రంగం లో మన్నాన్ మాస్టర్ వేములవాడలో నిరుపమాన కృషి చేశారని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, పట్టుదల, పోరాడే శక్తిని పెంపొందించి వారిని విజేతలుగా తీర్చిదిద్దారని అన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం కరాటే లో వారి 35 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం అని అన్నారు. లాభాపేక్ష లేని మనస్తత్వం మన్నాన్ మాస్టర్ ది అని, వేములవాడలో కరాటే అంటే మన్నాన్ మాస్టర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్లాక్ బెల్ట్ బృందం కరాటే శిష్యులు విజయ్, మైఖేల్,తిరుపతి, రాజు, ఇబ్రహీం, భాస్కర్, జె జె ఎస్ సభ్యులు ఎస్.దామోదర్ ,కె.లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...

- ముందుగా భీమేశ్వర ఆలయంలో కోడెమొక్కు
- తెలంగాణ చౌకులో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న... నాయకులు

వేములవాడ, ఫిబ్రవరి,17,తెలంగాణ పత్రిక.



తెలంగాణ జాతిపిత తొలి ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలను వేముల వాడ పట్టణంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనం గా నిర్వహించారు. ముందుగా పార్టీ శ్రేణులు అందరుకలిసి భీమేశ్వ రాలయం లో కోడెమొక్కు ను చెల్లించుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసీఆర్ ఉండాలని భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెలంగాణ చౌక్లో పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై కేసీఆర్ జై జై కేసీఆర్ లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ తెలంగాణ చౌకులో గులాబీ సంబరాన్ని నింపారు.

## తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక )

మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు , జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కార్పొరేటర్లు రవీందర్ సింగ్, గుగ్గిళ్ళ జయశ్రీలు అతిథులుగా పాల్గొన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడిన మాజీ సీఎం కేసీఆర్ నిండూనూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు తెలంగాణ ను ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్ అని మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆ భగవంతుణ్ణి కేసీఆర్ కి ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇంకా సేవలు అందించాలని కోరుకుంటున్నామని అతిథులు కేసీఆర్ సంక్షేమ పథకాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర టెంపుల్ డైరెక్టర్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చుక్క శ్రీనివాస్ , ఆరే రవి గౌడ్ , పటేల్ సుధీర్ రెడ్డి , సుంకె శాల సంపత్ రావు ,పటేల్ శ్రవణ్ రెడ్డి , సోమిరెడ్డి రాజా నరేష్ రెడ్డి, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్ ,వడ్లకొండ పర్శరామ్, దూలం సంపత్,రవి నాయక్ మున్నా , గుర్రం మహేందర్ , చొక్కారపు చంద్రం , గంటల రేణుక, అజయ్ , వినోద్ , అన్వేష్ , చేతి చంద్ర శేఖర్ , మెరుగు శ్రీనివాస్ గౌడ్ , ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసిన పూదూరి జితేందర్‌రెడ్డి

- కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటర్ ప్లాంట్ ప్రారంభం
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక



ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదూరి జితేందర్‌రెడ్డి (ఉప్పల్ పీజేఆర్) ముందుకొచ్చారు విద్యార్థుల కోసం 500 లీటర్ల సామర్థ్యం కలిగిన "ఆర్వో వాటర్ ప్లాంట్ " ఏర్పాటు చేయించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ల చేతుల మీదుగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు ఈ కార్యక్రమం లో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు ప్రిన్సిపల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సొంతంగా వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసినందుకు పూదూరి జితేందర్‌రెడ్డిని వారు అభినందించారు. ప్రజాసేవ లో ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఉప్పల్‌లోని కూరగాయల మార్కెట్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాచవాణి సింగారంలో ఇంటిని కూల్చిన భాస్కర్ గౌడ్

- క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏసీపీ కు ఫిర్యాదు చేసిన సీపీఐ నేతలు
- బాధితులకు అండగా నిలవాలని పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి
- ఉమా మహేష్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక



ఘటకేసర్ మండలం మహేశ్వరి నగర్ కాలనీ కాచవాని సింగారం గ్రామం సర్వేనెం 66 లో ప్రభుత్వం నిర్మించిన నివాస గృహాలపై భాస్కర్ గౌడ్ తదితరులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఖండిస్తూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మోహన్ కుమార్ కు సీపీఐ మేడ్చల్ జిల్లా బృందం ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ఘటకేసర్ మండలం మహేశ్వరి నగర్ కాలనీ కాచవాని సింగారం గ్రామం సర్వేనెం 66 లో ప్రభుత్వం నిర్మించిన నివాస గృహాలలో 17 కుటుంబాలు 30 సంవత్సరాల నుండి నివాసిస్తూ వస్తున్నారని వీటిలో ఒక నివాస గృహంలో నివాసం ఉంటున్న ఫర్హానా బేగం ఇంటిపై ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు దాదాపు 50 మంది గుండాలను(ట్రాన్సజెండర్లను) తెచ్చి భాస్కర్ గౌడ్ అనే వ్యక్తి పర్హానా బేగం ఇంటిపై దాడి చేయించి ఇంటి తాళం విరగొట్టి తలుపులు విరగొట్టి గోడలు విరగొట్టి సామాన్లు బయట పారేసి ఇంటి ముందు వేసిన రేకుల షెడ్డు విరగొట్టి ఆమె కొడుకు అసద్ బిన్ యూసుఫ్ ను చెప్పులతో కొట్టించి ఇంట్లో ఉన్న 20,000 రూపాయలు తీసుకొని పారిపోవడం జరిగిందని వారు పోలీస్ అధికారులకు తెలిపారు ఈ ఘర్షణ జరుగుతుందని మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యం చేశారని అన్నారు బాధిత కుటుంబాలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ అండగా ఉంటుందని తక్షణమే భాస్కర్ గౌడ్ ట్రాన్సజెండర్లపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేందర్, మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఘట్కేసర్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ ఉప్పల్ మండల కార్యదర్శి టి సత్యప్రసాద్, ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ దండు రమేష్, సిపిఐ పార్టీ నాయకులు సయ్యద్ భాష, ఇస్తారీ, భూతం ఐలయ్య, ఫర్జానా బేగం నిరంజన్ ఎస్ కె నజీమా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భౌతిక దేహాలకు & మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన

- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ..

నర్సంపేట ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక



మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. వార్త దినపత్రిక నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ రడం శ్రీనివాస్ తండ్రి క్రీ"శే రడం సారయ్య ..తిమ్మంపేట గ్రామానికి చెందిన క్రీ"శే దండు మల్లమ్మ దుగ్గొండి మండలం బర్వవంతపురం గ్రామానికి చెందిన క్రీ"శే సకినాల సమ్మయ్య ..దుగ్గొండి మండలం బొబ్బరంపల్లె గ్రామానికి చెందిన అనుముల రాజిరెడ్డి తల్లి క్రీ"శే అనుముల రాంబాయి ..నర్సంపేట మండలం చంద్రయ్య పల్లె గ్రామానికి చెందిన క్రీ"శే భాషబోయిన రాజమ్మ ..నర్సంపేట మండలం చంద్రయ్య పల్లె గ్రామానికి చెందిన క్రీ"శే బర్గెల ఎల్లమ్మ నర్సంపేట మున్సిపాలిటీ ముగ్ధంపురం లో క్రీ"శే చీకటి భాగ్యవతి భౌతిక దేహాలకు,మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్ , దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి కార్పొరేట్ ఎస్&పిసి నందు 4 రోజుల ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17

సింగరేణి వ్యాప్తముగా గల ఎస్&పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా మంగళవారం నుండి 20.02.2026 వరకు కొత్తగూడెం ఎస్&పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 54 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైన దని, ఈ నాలుగురోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్& పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్& పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్‌హుస్సేన్‌తో పాటు డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీణవంకలో కన్నుల పండుగగా సాగిన శివపార్వతుల ఊరేగింపు

- గ్రామస్తులు ఆకట్టుకున్న మను ఈవెంట్స్ కోలాటం నృత్యాలు...

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు చివరి రోజున సోమవారం రాత్రి ఆది దంపతుల ఉత్సవ విగ్రహాలను అంగరంగ వైభవంగా రంగురంగుల పువ్వులతో, విద్యుత్ లైట్ల తో అలంకరించి, వీణవంక శివాలయం నుండి బయలుదేరి గ్రామ పురవీధుల గుండా వెళ్తూ, బస్టాండ్ వరకు గ్రామస్తులకు దర్శనమిస్తూ, పండుగ వాతావరణం లో మను ఈవెంట్స్ వారు చేసిన నృత్యాలకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. ఆది దంపతుల ఊరేగింపులో సప్తవర్ణాలు కలిగిన ఇంద్రధనస్సు వలే రంగులు విరజిమ్మె విద్యుత్ కాంతులను ఏర్పాటుచేసిన ఆలయ చైర్మన్ శ్రీధర్ ను గ్రామస్తులు ప్రశంసించారు. గ్రామ పురవీధుల గుండా దేవీ దేవతలు తమ ఇండ్ల ముందుకు రాగానే, భక్తులు నిండు బిందే తో నీళ్లను ఆరగిస్తూ, టెంకాయ కొట్టి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ ఊరేగింపులోగ్రామస్తులతోపాటు, భక్తులు, చిన్నారులు ఐదు గంటల పాటు ఆది దంపతులైన శివపార్వతుల భక్తి పరవశంలో మునిగితేలారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17



జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు.పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించి, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, వైద్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 23 వారాలకు జన్మించిన శిశువులను సైతం కాపాడవచ్చు

- శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో ప్రాణ రక్షణ
- అవగాహన సదస్సులో హైటెక్‌సిటీ మెడికవర్ వైద్యుల వెల్లడి

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక)




23 వారాల్లో జన్మించిన శిశువులను కూడా కాపాడే అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందని హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు నియోనాటలిస్టు డాక్టర్ రవీందర్‌రెడ్డి, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధుమోహన్, గైనకాలజిస్టు డాక్టర్ భార్గవి వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో హై రిస్క్ గర్భధారణల్లో నెలలు నిండకుండా జన్మించిన శిశువులకు ఆధునికి పరికరాలతో చేపడుతున్న నియోనాటల్ చికిత్స విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల మాట్లాడుతూ హైరిస్క్ గర్భదారణ తల్లుల్లో ప్రతి నిమిషం విలువైనదేనని, 'గోల్డెన్ అవర్' కీలకమన్నారు. కరీంనగర్ వంటి ప్రాంతాల్లో హై రిస్క్ గర్భధారణలు, నెలలు నిండకుండా జరిగే ప్రసవాల సందర్భాల్లో సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు నెలలు నిండకుండా జన్మిస్తుండగా, వీరిలో చాలామందికి జన్మించిన తొలి గంటలోనే "గోల్డెన్ అవర్" ప్రత్యేక నీయోనేటల్ చికిత్స అవసరం అవుతోందన్నారు. 2324 వారాల్లో జన్మించిన శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్‌లో అత్యాధునిక ఎన్ఐసీయూ సదుపాయాలు, 24 గంటల నీయోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హై రిస్క్ గర్భధారణలు, నవజాత శిశువుల సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన కేంద్రాలకు రిఫర్ చేస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. హైరిస్క్ గర్భధారణలను తొలిదశలోనే గుర్తించడం అత్యంత అవసరమని తెలిపారు. తీవ్రమైన రక్తహీనత, రక్తపోటు, మధుమేహం, శిశువు ఎదుగుదల లోపం వంటి సమస్యలు ప్రసవానికి ముందే సంకేతాలు చూపుతాయని చెప్పారు. గర్భధారణ సమయంలో లేదా జన్మించిన వెంటనే గుర్తించి, పుట్టుకతో శస్త్రచికిత్స అవసరమైన సమస్యలను ప్రసూతి , నీయోనేటాలజిస్టు, పీడియాట్రిక్ సర్జన్ల సమన్వయంతో సురక్షితంగా చికిత్స చేయవచ్చని చెప్పారు. హైటెక్‌సిటీ మెడికవర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయం అందుబాటులో ఉందని తెలిపారు. కరీంనగర్ మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ హెడ్ కోట కర్నాకర్, హెచ్ ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా గద్వాల ప్రభుత్వ దవఖానలో పాలు పండు బ్రెడ్లు పంపిణీ

- బాసు శ్యామల హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/02/26



ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రినందు తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారి 72వ జన్మదినం సందర్భంగా బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీఎస్.కేశవ్ గారితో కలిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు గారు ప్రారంభించారు. అనంతరం, శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వారు వారిని శాలువతో సత్కరించారు. అంతక ముందు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుబ్బన్న, కిరణ్, మోహన్, రాముడు, కోటేష్, యూసఫ్,మోనేష్,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు,సాకి డేవిడ్,బాసు గోపాల్, వంశీ, రాజు, రవి, ప్రహ్లాద్,రాజేష్, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హిమ్మత్ నగర్‌లో ఘనంగా కెసిఆర్ బర్త్డే వేడుకలు..



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని గ్రామ బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగె ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నల్ల మమత తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రాజవీరు, మాజీ ఉపసర్పంచ్ గెల్లు రమేష్, వార్డు సభ్యులు కర్నకంటి నవ్య-భాస్కర్ రెడ్డి, లడె సంపత్ రావు, మోర్తాల బాబురావు, దొండపాటి సంపత్ రెడ్డి,కోల రమేష్, మ్యాక మహేందర్ లోనే సదరావు, నల్ల శ్రీనివాస్ రెడ్డి, యూత్ నాయకులు గెల్లు అజయ్,ఇరుపాల అజయ్, అంగర్క అశోక్, అమ్ము, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఖాతాల్లో జహీరాబాద్ మున్సిపాలిటీ పీఠం..

- జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ గా మొహ్మద్ యూనుస్ వైస్ చైర్మన్ గా శిరీష..



తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 17,

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీని కూడా కాంగ్రెస్ ఖాతాల్లో వేసుకొంది. జహీరాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 37 వార్డులు ఉండగా చైర్మన్ పదవికి సుమారు 19వార్డులు మెజారిటీ అవసరం ఉండగా 14వార్డు లో కాంగ్రెస్ గెలుపొందగ,స్వాతంత్ర అభ్యర్థులు,ఎంఐఎం మద్దతుతో చైర్మన్ పదవిని కాంగ్రెస్ కైవసం చేసుకొంది. చైర్మన్ గా 5వ వార్డు కౌన్సిలర్ మోహ్మద్ యూనుస్ గారిని ఎన్నుకోగా,వైస్ చెర్మన్ గా 16వ వార్డు కౌన్సిలర్ శిరీష రెడ్డి గారిని ఎన్నోకోబడ్డారు. జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ దక్కించు కొన్న కాంగ్రెస్ నాయకులలో మరియు పార్టీ శ్రేణులు ఎంతో ఆనందం వ్యక్తం చేసారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ మొహ్మద్ యూనుస్ మాట్లాడుతూ తాను ప్రజల కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటూ, జహీరాబాద్‌ని అభివృద్ధిలోకి తీసుకెళ్తాను అని,గత పది సంవత్సరాల నుండి జహీరాబాద్ లో ఎన్నో కాలనీలో రోడ్లు,మంచి నీరు వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. కాబట్టి సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తాను అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల మంచి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు అని, కాబట్టి ప్రతిపక్షాలు ఐన బిఆర్ఎస్,బిజెపి మాటలు ప్రజలు నమ్మొద్దని ఆయన అన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుక గా పండ్ల పంపిణీ





తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 17 బోధన్ మండలం :

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) 72వ జన్మదిన వేడుక సందర్భంగా మంగళవారం రోజు పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ కౌన్సిలర్ అశోక్ రెడ్డి , కౌన్సిలర్ లక్ష్మి , పార్టీ నాయకులు బెంజర్ గంగారాం , మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్యరథ సారథిని తెలిపారు. కెసిఆర్ గారు ఎల్లప్పుడు ఆయురా రోగ్యాలతో ప్రశాంతత తో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధకులైన కెసిఆర్ కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగుల రవిశంకర్ గౌడ్,శంకర్ గౌడ్,నరేష్, హరిశంకర్,బోదు శంకర్, శివ,కన్ను గౌడ్, సాగర్ , జకీర్,రవి సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలని సమాచార శాఖ ఆదేశం

కొత్తగూడెం ఆర్ సి , ఫిబ్రవరి 17:

తెలంగాణ ప్రభుత్వం జిల్లా స్థాయిలో మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ లేఖ సంఖ్య 010432/ఎంఆర్/2026, తేదీ 16-02-2026 ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో, జిల్లా స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేసి మీడియా ప్రతినిధులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎంఎస్ నెం. 252 (22-12-2025), జి.ఓ. ఆర్.టి. నెం. 103 (24-01-2026), జి.ఓ. ఆర్.టి. నెం. 229 (12-02-2026)లను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలో వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. పనిచేస్తున్న జర్నలిస్టుల సంఘాలైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (పెండింగ్), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుంచి ఒక్కొక్క ప్రతినిధిని సూచించాల్సి ఉంటుంది. అదేవిధంగా పెద్ద తెలుగు, ఉర్దూ దినపత్రికలు, మధ్యస్థ మరియు చిన్న దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల నుంచి ఒక్కొక్కరిని జిల్లా కలెక్టర్ అర్హతల ప్రకారం నామినేట్ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రాంతీయ మేనేజర్ లేదా డిపో మేనేజర్ స్థాయి అధికారి కూడా కమిటీలో సభ్యునిగా ఉండనున్నారు. సంబంధిత జర్నలిస్టు సంఘాల నుండి ప్రతిపాదనలు స్వీకరించి, నిర్ణయించిన నియమావళి ప్రకారం కమిటీ ఏర్పాటు చేయాలని సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ స్పష్టం చేసింది. జిల్లా స్థాయిలో మీడియా ప్రతినిధులకు అక్రెడిటేషన్ జారీ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి.

## గ్రంథాలయ అభివృద్ధే లక్ష్యం చైర్మన్ పసుపులేటి వీరబాబు




కొత్తగూడెం ఆర్సి, ఫిబ్రవరి 17:

పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించేందుకు శాఖా గ్రంథాలయం టేకుల పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన "పుస్తక ప్రియుల పాదయాత్ర"లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు కీలకంగా నిలిచారు. ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడమే కాకుండా, గ్రంథాలయాల ప్రాముఖ్యత పై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ, గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన ద్వారాలంటూ పేర్కొన్నారు. మండలంలోని ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అధికారులు, మేధావులు, ప్రజాప్రతినిధులు కలిసి గ్రంథాలయాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు పై చైతన్యం పెంపొందించడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పుస్తక ప్రియుడు చాగంటి కృష్ణమూర్తి మాట్లాడుతూ, గ్రంథాలయంతో తనకు ఐదుదశాబ్దాల అనుబంధం ఉందని పేర్కొంటూ, ప్రజలు పఠన సంస్కృతిని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గండుగులపల్లి 100% సోలార్ విద్యుత్ వినియోగ గ్రామంగా నిలువనుంది ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 17

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వగ్రామమైన గండుగులపల్లిలో ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అమలు చేస్తున్న సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు సౌర విద్యుత్ సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు ఈ క్రమంలో గండుగులపల్లి గ్రామం 100% సోలార్ విద్యుత్ ఉపయోగించే గ్రామంగా పైలట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. ప్రస్తుతం సోలార్ ప్యానెల్లు అవసరమైన పరికరాల అమరికల పనులు వేగంగా కొనసాగుతున్నాయి ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందడంతో పాటు విద్యుత్ బిల్లుల భారం తగ్గి వారికే అదనపు ఆదాయం లభించనుందని పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణకు సోలార్ విద్యుత్ తోడ్పడుతుందని గ్రామీణాభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు గండుగులపల్లి రాష్ట్రానికి ఆదర్శ గ్రామంగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త అభివృద్ధి ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత కారణజన్ముడు శ్రీ కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా గ్రూప్స్ మెటీరియల్ పంపిణీ




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)17/02/26

గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ తక్షణమే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని మరియు జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని, అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాగర్ దొడ్డి కిరణ్, కొమ్ము రంగస్వామి, మల్దకల్, నరసింహ, కిరణ్, కృష్ణ నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో ఘనంగా సాగిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా జరిపారు. జన్మదిన వేడుకలో భాగంగా బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీపీ,మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ, భారీ బాణసంచా కాలుస్తూ, తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత డిసెంబర్ 9న తన ప్రాణాన్ని పణంగా పెట్టి నిరాహార దీక్ష చేయడం వల్లే, తెలంగాణను సాధించడం జరిగిందని, కెసిఆర్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైందని, రైతంగాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించగానే పచ్చని పంట పొలాలతో తెలంగాణ సస్య శ్యామలంగా మారిందని, విద్యార్థులకు ఉచిత విద్య, రైతన్నలకు రైతు రైతుబంధు, రైతు బీమా పథకాన్ని ప్రారంభించి ఐక్యరాజ్యసమితి ప్రశంసలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాష్ట్రాలన్నిటిలో ఐటీ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించడానికి కేటీఆర్ పాత్ర అమోఘమని, తెలంగాణలో సాగునీటి మిషన్ కాకతీయ, త్రాగునీరు కోసం మిషన్ భగీరథ, పేదవారికి కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టి ఉత్తమ ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రశంసలు పొందిన కెసిఆర్ మరో మారు తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్, ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

-శేరిలింగంపల్లిలో ఘనంగా 72 అడుగుల భారీ చిత్రపటం. సేవా కార్యక్రమాలతో సందడి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ యువ నేత మారబోయిన రవి యాదవ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ప్రాంతీయంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని సూచిస్తూ 72 అడుగుల భారీ చిత్రపటాన్ని నేల పై చిత్రకారులతో ప్రత్యేకంగా వేయించడం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రంగు రంగుల పెయింట్లతో కళాత్మకంగా రూపొందించిన ఈ చిత్రపటం చూసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేసీఆర్ నాయకత్వం పై అభిమానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ చిత్రాన్ని చూసి ప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. చిత్రపటాన్ని పరిశీలించిన ఆయన, ఇంత భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించిన మారబోయిన రవి యాదవ్ ను అభినందించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ప్రజల హృదయాల్లో ఆయనకు ఉన్న ప్రత్యేక స్థానం ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు. వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. మారబోయిన రవి యాదవ్, ఆధ్వర్యంలో కొండాపూర్ ఏరియా హాస్పిటల్ మెటర్నిటీ వార్డులోని బాలింతలకు అరటిపండ్లు, యాపిల్, బత్తాయి వంటి పండ్లను పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రవి యాదవ్, తెలిపారు. బాలింతలు, వారి కుటుంబ సభ్యులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ ప్రజా సేవే తమకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, అభివృద్ధి పట్ల చూపిన దూరదృష్టి తమకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. మొత్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లిలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి,భారీ చిత్రపటం, సేవా కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందాయి. పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు కలిసి జరుపుకున్న ఈ వేడుకలు ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి..

## అంగరంగ వైభవంగా జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- జ్యోతిర్మిడి కార్యక్రమము
- రామలింగేశ్వర దేవాలయంలొ బ్రహ్మ సూత్ర లింగేశ్వరునికి భక్తిశ్రద్ధలతో ఘనమైన పూజలు
- శివ స్వాములు పాదయాత్ర కార్యక్రమం

ఆమనగల్లు ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ రామ లింగేశ్వర స్వామి టెంపుల్ ట్రస్టు ,శివ భక్త మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివాభిషేకం, హోమం కళ్యాణం జ్యోతిర్మిడి అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమములో వేరెడ్డి లక్ష్మమ్మ వెంకట్రాంరెడ్డి వారు స్థాపించిన దేవాలయం సుమారుగా 55 సమస్సారాలుగా అ లోకైక నాధునికి పూజలు కల్యాణాలు హోమాలు అగ్నిగుండాలు ఊరేగింపు కార్యక్రమాలు గుడి నిర్మాణ దాత వారి పుత్రుల ,గ్రామ ప్రజలు శివ స్వాముల సమక్షంలో 30 సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యములో కార్యక్రమాలు నిర్వహిస్తు_న్నారు. ఈ సందర్భంగా వేరెడ్డి శోభ శేకరెడ్డి, వీరెడ్డి మంజుల రామ్ రెడ్డి గుడి కట్టించిన వారి కుమారులు గణపతి పూజతో మొదలు పెట్టారు. గణపతి పూజ అభిషేకం హోమము పెద్దకుమారుడు నిర్వహించారు. మంజుల రాంరెడ్డి కూన సంతోష్ దంపతులు శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. పూజారి శ్రీశైల వేదపాఠశాల కడ్తాల రాజేష్ పూజ కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా కొందరూ భక్తులు మాట్లాడుతూ మా జిల్లెల్ల గ్రామంలో బ్రహ్మ సూత్ర గల శివలింగం సుమారుగా 55 వార్సికోస్తవాలుగా లోకైక నాధుడు పూజలు అందు కుంటున్నారన్నారు. సాక్షాత్తు ఇక్కడ వెలిసినటువంటి లింగరూపిడిని, బ్రహ్మాసూత్ర లింగం అని అంటారన్నారు. కింద బ్రహ్మ మధ్యలో విష్ణువు యోని స్వరూపము తర్వాత శివుడు కలిగి ఉన్నలింగాన్ని బ్రహ్మసూత్ర లింగంగా దర్శనం ఇస్తాడన్నారు. శివరాత్రి రోజున స్వామివారిని 16 రకాల సుగంద్ర ద్రవ్యాలతో గంగ స్థానం చేయించడం జరుగుతుందన్నారు. శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని




పేర్కొన్నారు. ఈ శివాలయంలో పూజలు చేస్తే కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం చేసే దేవుడని గ్రామ ప్రజల నమ్మకం అన్నారు. అనతరం అల్పాహారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ, రామలింగేశ్వర స్వామి టెంపుల్ ట్రస్ట్ సభ్యులు ,శివ స్వాములు,భక్తులు, జిల్లెల్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదుల పై దాడులను ఖండిస్తూ దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 17



దమ్మపేటలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. దుర్మార్గంగా న్యాయవాదులను హత్య చేసిన హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, న్యాయవాదులకు తక్షణమే ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

**- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) గారికి వినతి పత్రం**

రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక)

గత వారం సీ సీ ఎల్ ఏ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపి వేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు మరియు రంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న (42) మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని మాలో చాలా మంది వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ముఖ్యంగా, ఈ 632 మంది సిబ్బంది మరియు వారి కుటుంబాల సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో, వారి సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక మరియు సామాజిక సమస్యలు



తలెత్తే ప్రమాదం ఉందని విన్నవించుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రాజు, అనిల్, శ్రీనివాస్, పరమేశ్వర్,సుజాత, కామాక్షి, వనజ, మరియు వివిధ కలెక్టరేట్, ఆర్డీఓ మండల ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 17 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కెసిఆర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథ నాయుడు, మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి జలీల్ పాల్గొన్నారు. ముందుగా నాయకులు కార్యకర్తలు అందరూ కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణకు కెసిఆర్ శ్రీరామరక్ష అని కొనియాడారు. మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఆరు శతాబ్దాల తెలంగాణ కాలాన్ని ఉద్యమస్ఫూర్తితో తెలంగాణ ప్రజలందరినీ ఐక్యత చేసి స్వరాష్ట్రాన్ని సాధించినా నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. 60 సంవత్సరాల కలను నిజం చేసిన కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు పది సంవత్సరాల పాటు తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిని చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయినందుకే రాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, దళిత బందు, బీసీ బందు, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ లాంటి మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి




పథంలో అగ్రస్థానంలో నిలిపారని, రాష్ట్ర ప్రజలందరూ వారి పాలనలో సుభిక్షంగా ఉన్నారని అందుకే కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు వివిధ హోదాల తాజా మాజీ ప్రజా ప్రతి నిధులు, ఉప సర్పంచ్ కల్యాణకారి కాజా, మాజీ వార్డ్ మెంబర్ సంపత్ నాయుడు, మాజీ కో ఆప్షన్ నెంబర్ తో పాటు టైలర్ చంద్రయ్య, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల పై పోరుబాట

**- పెద్దమల్లారెడ్డిలో ఒక్కటైన బాధిత గ్రామస్తులు**

**- ఉధృతమవుతున్న ఉద్యమం.. ప్రభుత్వం పై ఒత్తిడికి సిద్ధం**

భిక్కనూరు ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రం సమీపంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఫ్యూజన్ ఫార్మాకంపెనీ విషయంలో ప్రాంతంలో పరిశ్రమల స్థాపన వల్ల పెరుగుతున్న కాలుష్యంపై స్థానిక ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.తమఊపిరిని తీస్తున్న కాలుష్యకారక పరిశ్రమలకు వ్యతిరేకంగా గ్రామస్తులు ఏకమవుతున్నారు. మంగళవారం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో కాలుష్యం పై పోరాటం చేసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సన్నద్ధమయ్యారు.

**ఉమ్మడి పోరాటానికి పిలుపు**

పెద్దమల్లారెడ్డిలో జరిగిన ఈచర్చల్లో వివిధ గ్రామాల ప్రతినిధులు కాచాపూర్, అయ్యవారిపల్లి, పెద్దమల్లారెడ్డి,కంచర్ల, మల్లుపల్లి గ్రామాల ప్రతినిధులు,రైతులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పరిశ్రమల నుండి వెలువడే రసాయన వ్యర్థాలు, గాలికాలుష్యం వల్ల సాగునీరు, తాగునీరు కలుషితం కావడమే కాకుండా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశం లోని కీలక అంశాల పైన చర్చించారు.పరిశ్రమల ఆగడాలను అడ్డుకోవడానికి అన్ని గ్రామాలు కలిసికట్టుగా ఒకే వేదికపైకి రావాలని నిర్ణయించారు. ప్రభుత్వం పై ఒత్తిడి కార్యాచరణకు అంకురార్పణ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను బేఖాతరు చేస్తున్న పరిశ్రమల వివరాలను సేకరించి, ప్రభుత్వం పై



ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ రూపొందించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో ఎటువంటి ఆలోచన లేదు.అవసరమైతే చలో కలెక్టరేట్ లేదా రహదారుల దిగ్బంధనం వంటి కార్యక్రమాలు చేపట్టాలని యోచిస్తున్నారు.

**హెచ్చరిక.. ఉద్యమం ఆగదు!**

“మా ప్రాణాలు పోయినా సరే, మాఊరి మట్టిని నీటిని కలుషితం కానివ్వం“ అని గ్రామస్తులు ఈ సందర్భంగా నినదించారు.అభివృద్ధి పేరుతో వినాశనాన్ని తెస్తున్న పరిశ్రమల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని,లేని పక్షంలో తమ నిరసనను రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నెలకొన్న ఈఉద్రిక్త పరిస్థితులు అధికార యంత్రాంగానికి సవాలుగా మారాయి.

## మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష ప్రమాణ స్వీకారం





మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి :(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎవరి దక్కుతుందో అనే పట్టణ ప్రజలల్లో ఉత్కంఠ కు తెరపడింది. గత కొన్ని రోజులుగా అనేక సందేశాలు సమీకరణాల మధ్య ఎట్టకేలకు మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళ కావడంతో ఆస్థానాన్ని బీసీ మహిళ అభ్యర్థిని వరించింది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక కౌన్సిలర్లు గెలిచినప్పటికీ చైర్మన్ ఎన్నికల విషయంలో గోపియత పాటించారు. సోమవారం జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సమక్షంలో మున్సిపల్ చైర్మన్‌గా 31 వార్డుకు చెందిన చిలుకూరి సుధా, 41 వార్డు కౌన్సిలర్ కు వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష ను ఎన్నుకున్నారు. వీరితో సబ్ కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. తధానంతరం వారు అయొక్క బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మిగత కౌన్సిలర్లు అందరు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, గుడిపాటి శిరీష నవీన్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా మంత్రులు సహకారంతో ఈ యొక్క మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు అన్నారు.మా యొక్క ఎన్నికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన.



కొడిమ్యాల, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక).

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బిఆరెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం 350 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పునుగొటి కృష్ణారావు, తిప్పాయపల్లె గ్రామ సర్పంచ్ లాగల రాజేశం, వివిధ గ్రామాల బిఆరెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు,బిఆరెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బిఆరెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బిఆరెస్ నాయకులు కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కెసిఆర్ ఆరోగ్యంగా నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నిజాంసాగర్‌లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



జుక్కల్ ఆర్సి /తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17

నిజాంసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- రోగులకు పండ్ల పంపిణీ**



ముధోల్:17ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల ను మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా నిర్వ హించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రా ణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కేదక్కిం దన్నారు. బంగారు తెలంగాణ కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కేసీ ఆర్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకు న్నారు.అనంతరం కేక్‌ను కట్ చేసి మిఠాయిలను ఒకరి నొకరు పంచి పెట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో పద్మల గంగారెడ్డి, కాసారం శ్రీకాంత్ చారీ, విజయ్ కుమార్, భోజన్నతో పాటు తదితరలున్నారు.

## భీమారం మండల గ్రామ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణా

భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17



జగిత్యాల జిల్లా భీమారం మండల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని మన్నెగూడెం రైతు వేదికలో ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ప్రారంభించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో భీమారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొననున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు తమ బాధ్యతలు, గ్రామాభివృద్ధి పథకాలు, పంచాయతీ రాజ్ వ్యవస్థలో పాత్ర, ఆర్థిక నిర్వహణ, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి రూపొందించ బడుతుందని ఈ కార్యక్రమంలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎంపిడిఓ నీరజ, ట్రైనర్స్ ఆదిరెడ్డి, పూజిత, అపర్ణ, మండల కార్యదర్శులు రవీందర్, దివ్య, ప్రవీణ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట ప్రాథమిక పాఠశాలను జిల్లా స్థాయి అధికారుల పరిశీలన



ఊర్కొండ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండపేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజు జిల్లా స్థాయి అధికారులు నిరంజన్ మరియు నెహ్రూప్రసాద్ సందర్శించడం జరిగింది.పాఠశాల రికార్డులను,టీచర్ టీచింగ్ డైరీలను,విద్యార్థుల వర్క్ బుక్ లను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ రహీం, ప్రధానోపాధ్యాయులు అలివేలు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సామాగ్రి పంపిణీ

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి పరీక్షా ప్యాడులు మరియు పరీక్ష సామాగ్రి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి గోవిందరావు మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకోబ్ ప్రతాప్ జర్నలిస్టులు వుల్లోజి రమేష్ కరాటే వేణు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పునః సమీక్షించాలి

- రంగారెడ్డి జిల్లా టీజీవో అధ్యక్షుడు డాక్టర్ కె రామరావు మరియు కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి




రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక)

ఈరోజు రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె రామరావు మరియు కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) పైన రంగారెడ్డి జిల్లా అధికారులు మరియు ఇతరుల నుండి అందిన సూచనలు ప్రతిపాదనల ఆధారంగా టీ జీ వో స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు మరియు ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.ఈ హెచ్ ఎస్ పైన ప్రభుత్వంతో రాబోయే చర్చలలో మా వినతులను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదించవలసినదిగా కోరడమైనది..

## కొండ మడుగు గ్రామ సర్పంచ్ పాండురంగంను పరమర్శించిన బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

- త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక



కొండమడుగు గ్రామసర్పంచ్ పాండురంగం ఇటీవల ఆస్పత్రి లో చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయ్యి స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి పాండురంగం ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసి,వైద్యుల సూచనలు పాటి స్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పాండురంగంను వారి కుటుంబా నికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మల్లేష్, ఏనుగు మచ్చేందర్ రెడ్డి, రఘురామిరెడ్డి, కాసుల వెంకటేష్ గౌడ్, మహేష్, సాయిలు, ఎస్ కే సలీం, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పాల్గొని సర్పంచ్ పాండురంగం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మద్రిమడ్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.కోనరావుపేట మండలం మద్రిమడ్ల గ్రామంలో ఏనుగుల భగవాన్ రెడ్డి, నిమ్మపల్లి గ్రామంలో విక్కుర్తి రేణుక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు.మండలానికి మొత్తం 577 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 460 ఇండ్లకు ముగ్గు పోయగా, బేస్ మెంట్ లెవెల్ లో 401 ఇండ్లు, 325 ఇండ్లు గోడల వరకు, 287 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముగ్గు పోసిన వారి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం కావాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారితో మాట్లాడి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

కొత్తగూడెం, లీగల్ ప్రతినిధి: 17( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో చోటుచేసుకున్న ద్విహత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు వెలువరించారు. దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన గుడిమెట్ల పోచమ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, 2022 జూలై 7న సాయంత్రం ఆమె బావ గుడిమెట్ల నాగేంద్రరావు తన భార్య, పిల్లలతో అన్నపురెడ్డిపల్లికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని కారణంగా ఆ రాత్రి ఆమె అత్త గుడిమెట్ల సుబ్బలక్ష్మి (50) మరియు తన కుమారుడు ఆకాష్ (7) నాగేంద్రరావు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లారు. మరుసటి రోజు ఉదయం పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి చూడగా, సుబ్బలక్ష్మి మరియు ఆకాష్ అనుమానాస్పద స్థితిలో మంచంపై మృతిచెందినట్లు గుర్తించారు. సుబ్బలక్ష్మి నోటి, ముక్కు నుంచి రక్తస్రావం జరుగుతుండగా, గడ్డం కింద గాయాలు ఉన్నట్లు గుర్తించారు. బాలుడు ఆకాష్‌కు కూడా గాయాల గుర్తులు కనిపించాయి. ఈ ఘటనపై దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఎస్సై కె. శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి అశ్వరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. బాలకృష్ణ దర్యాప్తు చేపట్టి, గుడిమెట్ల పోచమ్మ ఆడబిడ్డ భర్త, ఈస్ట్ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వలివేణు గ్రామానికి చెందిన మల్లవరపు శ్రీనివాసరావు ఈ ద్విహత్యలకు పాల్పడినట్లు నిర్ధారించారు. దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో మొత్తం 14 మంది సాక్షులను విచారించిన అనంతరం, నిందితుడు మల్లవరపు శ్రీనివాసరావు నేరం నిరూపితమైంది. ఈ నేపథ్యంలో కోర్టు ఆయనకు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ వాదనలు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి సమర్థవంతంగా నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్), పిసి సి.హెచ్. శ్రీను తదితరులు సహకరించారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సేవలు మరువలేనివి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి

ఊర్కొండ ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఊర్కొండ మండలం ఊర్కొండపేట శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో కెసిఆర్ పేరు మీద అర్చనా, అభిషేకం, మరియు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై కేకు కట్ చేసి టపాకాయలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. అనంతరము ఊర్కొండ యుపిఎస్ స్కూల్ లో విద్యార్థులకు స్వీట్స్,పండ్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని కొనియాడారు.కేసీఆర్ తన పాలనలో రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా చేసి రైతుల అభివృద్ధికి కృషి చేశారని వారి సేవలు మరువలేనివని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు శ్రేయోభిలాషులందరు అత్యధికంగా పాల్గొనడం జరిగింది.

# మండల వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నడిగూడెం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)



మండల వ్యాప్తంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ యాదవ మాట్లాడుతూస్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్ల నర్సిరెడ్డి, కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ కార్యదర్శి కాసాని సతీష్ యూత్ నాయకులు మేకల వీరబాబు వార్డు సభ్యులు దున్న మనీషా, పోలబోయిన విజయ కాసాని శైలజ, టిఆర్ఎస్ నాయకులు అనంతల ఆంజనేయులు దున్న సుధాకర్ నూనె నాగన్న అనంతల మహేష్ పోలంపల్లి వెంకన్న బెల్లం శ్రీనివాస్ వల్లెప్ శ్రీనివాస్ ఆర్ఎంపి సైదులు నక్క సైదులు ఎస్ కే జలీల్ కురాకుల కృష్ణమూర్తి మేకల గంగరాజు, కాసాని ఉపేందర్ దున్నా రవి ఆయా గ్రామాల వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు ,పార్టీ కార్యకర్తలు మురళీకృష్ణ ఎస్ కే జానీ తంగెళ్ళ మహేష్ మండల అనిల్ బడుగుల వెంకటేష్ అభిమానులు పాల్గొన్నారు.

# వాహనం దొంగిలించిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి. 17..



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని వాహనాన్ని దొంగిలించినవ్యక్తికీ ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు బోధన్ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపారు. వాహనాన్ని,నగదును దొంగిలించి పరారైన కేసులో నిందితుడికి బోధన్ కోర్టు ఏడాది జైలు శిక్ష ఖరారు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న కత్రోత్ జీవన్ (40) అనే ఖైదీ, జూన్ 29, 2025న బోధన్ లోని పెట్రోల్ బంక్ వద్ద విధులు నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న జైలు వాహనాన్ని (టిఎస్ 11 ఈడి 2415), 16,000 నగదును దొంగిలించి పరారయ్యాడు. దీనిపై బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన బోధన్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజిత నిందితుడు జీవన్‌ను దోషిగా తేల్చి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, 500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో సమర్థవంతంగా విచారణ జరిపిన సీఐ వెంకటనారాయణ,ఎస్‌ఐలు బి.మనోజ్ కుమార్, భాస్కరా చారి, ఏపీపీ రహీముద్దీన్ లైజన్ ఆఫీసర్ ప్రభుచరణ్, సి.డి.ఓలు సృజన్, నర్సింగ్‌లను సీపీ అభినందించారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకులతో సత్తా చాటిన రేస్ కళాశాల విద్యార్థులు

– జాతీయస్థాయి టాపర్ ను అభినందించిన చైర్మన్ బాణాల వసంత రెడ్డి

కోదాడ: ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)



జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ (సెషన్–1) ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు. ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ. ప్రతి ఏడాది మా సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ ట్రిపుల్ ఐఐటి వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో మరియు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

నడిగూడెం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో గల శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన సందర్భంగా ఆలయంలో స్వామివారికి అర్చకులచే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి హీరో కెసిఆర్ అని కెసిఆర్ పట్టుదల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుంది అన్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని మరల ముఖ్యమంత్రిగా కేసీఆర్ రే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న తీగూరు సంజీవరెడ్డి షేక్ జానీమియా వీరబాబు చంద్రన్న గౌడ్ వెంకటరాములు సయ్యద్ హుస్సేన్ వీరబాబు వెంకటేశ్వర్లు పిచ్చిరెడ్డి సైదులు వెంకటేష్ సత్యనారాయణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో కాంగ్రెస్ విజయోత్సవం: నాయకులకు శాలువాలతో సత్కారం

సదాశివపేట,ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక )



పట్టణంలో ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంలో అహర్నిశలు కృషి చేసిన నాయకులను ఘనంగా సన్మానించారు. సదాశివపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ చెర్యాల అంజన్న, టీజీసీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్, మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, రేజింతల్ సర్పంచ్ ఆశి రెడ్డి, ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాధర్ చారి తదితరులు పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు 12వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా ఎన్నికైన పులిమామిడి మమత కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, సదాశివపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 16 సీట్లు గెలుచుకోవడంలో ప్రతి కార్యకర్త చేసిన కృషి అభినందనీయమని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యతతో, పటిష్టమైన ప్రణాళికలతో ముందుకెళితే కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు, పార్టీ కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి,మాదాపూర్. జేఈఈ మెయిన్స్ సెషన్స్ 1లో హైదరాబాద్ ఫిజిక్స్ వాలా విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 17,( తెలంగాణ పత్రిక)




జేఈఈ మెయిన్స్ 2026 మొదటి సెషన్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఫిజిక్స్ వాలా ఇన్స్టిట్యూట్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబర్చిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు...ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కాలేజి యాజమాన్యం ఘనంగా సన్మానించారు... జాతీయ స్థాయిలో 99.94 శాతం మార్కులు సాధించి తమ విద్యార్థి సంభవ్ సురాన టాపర్‌గా నిలిచాడని ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు తెలిపారు. అదేవిధంగా 10 మందికి పైగా విద్యార్థులు 99 శాతానికి పైగా, 20 మందికి పైగా విద్యార్థులు 98 శాతం, 50 మందికి పైగా విద్యార్థులు 95 శాతం పైగా మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారని వెల్లడించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఫ్యాకల్టీల కృషి, విద్యార్థుల కఠిన శ్రమ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు... ఒత్తిడి లేని విద్యా విధానాన్ని అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఈ ఫలితాలే తమ బోధనా విధానానికి నిదర్శనమని ఫిజిక్స్ వాలా విద్యాసంస్థ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఈడి ఆనంద రామన్, సీఈఓ మునిందర్, అసిస్టెంట్ డైరెక్టర్ విద్య సాగర్, తదితరులు పాల్గొన్నారు..

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా పెన్నులు పుస్తకాల పంపిణీ చేసిన నీలోజిపల్లి టిఆర్ఎస్ నాయకులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నీలోజిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంతల బాల్ రెడ్డి, కొనకటి తిరుపతి, గూడ కిషన్, చెంచు సంపత్ తదితరులు పాల్గొన్నారు. అభిమానం ఆవుల లక్ష్మారెడ్డి కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆడపిల్లగా పుట్టిన పసికందు కన్న పేగు కు బరువైందా

– ముళ్ళకంపల్లో చలికి వణుకుతూ ఆకలి కేకల ఏడుపు అరుపులతో పసికందు.



కోదాడ : ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)

అప్పుడే పుట్టిన పసికందు ముళ్ళ కంపల్లో పడేసిన దారుణం మంగళవారం కోదాడ మండలం గుడిబండ శివారు ప్రాంతంలో కంపచెట్ల మధ్య నుంచి పసికందు ఏడుపు కేకలు ఆకలి కేకలు వినిపించడంతో అక్కడికి చేరుకున్న స్థానికులు పసికందును గుడ్డలు చుట్టి పడేసి ఉన్నట్లు చలికి వణుకుతూ ఆకలితో అల్లాడుతున్న ఆ బిడ్డను వెంటనే స్థానికులు రక్షించి వెంటనే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసుల సహాయంతో స్థానిక ఆశా వర్కర్ సహాయంతో ఆ ఆడ శిశువును సురక్షితంగా కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సూపర్డెంట్ దశరథ్ మాట్లాడుతూ. బేబీ కి మెరుగైన వైద్యం అందించగా ఆరోగ్యంగానే ఉన్నట్లు తెలిపారు. ఈ పాపను శిశువు సంరక్షణ కేంద్రం వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. వెంటనే స్పందించి రిస్క్యూ తీసుకొని సురక్షితంగా తీసుకువచ్చి ప్రాణాలు కాపాడిన పోలీసు వారికి మరియు ఆశ, స్థానిక గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ శిశువును ఆడ శిశువుగా పుట్టినందుకు వదిలేసారా, లేక ఇతర కారణాల వల్ల వదిలేల్లారని కోణం పై పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు సాయంత్రం బోధన్ లొ రథయాత్ర..





తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. ఫిబ్రవరి 17.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీఎక చక్రేశ్వర శివ మందిర్ బోధన్ లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివునికి ఈరోజు ప్రత్యేక పూజలు మరియు అలాగే మహాశివరాత్రి పర్వదినానఉపవాసము వున్న భక్తులకు అన్నప్రసాద వితరణ అలాగే భక్తులు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని భక్తులు వేల సంఖ్యలో పోటెత్తారు మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ముందుగానే ఈఓ రాములు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా. బార్కెట్లను మరియు మెడికల్ క్యాంప్ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయించారు ఈరోజు సాయంత్రం రథయాత్ర ను పూలతో తోరణాలతో అంగరంగ వైభవంగా తయారుచేసి ఈ రథ యాత్ర కార్యక్రమాము గుమ్మడి కాయలు కొట్టి రథయాత్రము ముందుకు కొనసాగించారు. యదయాత్ర కార్యక్రమం ముఖ్యఅతిథిగా బోధన్ ఏ సిపి. శ్రీనివాస్ టౌన్ ఎస్ హెచ్ఓ వెంకట నారాయణ గంగాధర్ పట్వారి ఈవో రాములు దేవోదాయ ధర్మాదాయ శాఖ వారు మరియు బీర్కూరు బుజ్జి. మున్సిపల్ కౌన్సిలర్ అశోక్ రెడ్డి బోధన్ పట్టణ పెద్దలు ఇట్టి రథయాత్ర కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## భీమారంలో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు



భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17

భీమారం మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదిన వేడుకలు జరిగాయి. మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, అభివృద్ధి సాధించడం వంటి విజయాలను గుర్తు చేశారు. ఆయన ఆలోచనలు, సేవలు తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో భీమారం గ్రామ అధ్యక్షులు ఎం డీ రాజబోస్, ఉపసర్పంచ్ దామెరా పరమేశ్వర్, మాజీ ఎంపిటిసి పల్లి అర్జున్,నాయకులు చెక్కపల్లి రఘు, చిలివేరి రెడ్డి, అరేటి వినోద్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలగ మల్ల చుక్కమ్మ కి నివాళులర్పించిన గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

కూసుమంచి మండలం మల్లేపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మాల మహానాడు నాయకులు తెలగమల్ల కాశయ్య మాతృమూర్తి తెలగమల్ల చుక్కమ్మ అకాల మరణానికి చింతిస్తూ మాల మహానాడు సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు లింగాల రవికుమార్ వారి నివాసానికి వెళ్లి చుక్కమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు వీరితోపాటు రిటైర్డ్ ఆర్డీవో జి ఎల్లయ్య సామాజిక సేవకులు చిలకబత్తిని కనకయ్య రిటైర్డ్ విఆర్ఓ గోవిందు మాజీ ఎంపీటీసీ బందెల కాంతారావు మాల మహానాడు నాయకుడు ఎర్ర గంగాధర్ పలువురు నాయకులు ప్రముఖులు చుక్కమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## సుస్మిత మోడేపల్లి టాన్స్ ప్రియా పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమంగా నిర్వహణ



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం సహకార నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ లో టాన్స్ ప్రియా పుట్టినరోజు వేడుకలు ఎంతో ఆనందంగా మరియు సేవా భావంతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సుస్మిత మోడేపల్లి టాన్స్ ప్రియా పుట్టినరోజును మానసిక దివ్యాంగులైన పిల్లల మధ్య కేక్ కట్ చేయించి, వారికి ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి అందించారు. పిల్లలతో కలిసి ఆనందంగా వేడుకలు జరుపుతూ వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు. సమాజానికి సేవ చేయాలనే మంచి ఆలోచనతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు పొందింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ టాన్స్ ప్రియా కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

# 101 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

-మొదటిపేజీ **తరువాయి :** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేశ్ పటేల్, ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# కఠిన షరతులతో ఐబొమ్మ రవికి బెయిల్

-మొదటిపేజీ **తరువాయి :** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది.ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం.. టిప్పర్ కిందపడి విద్యార్థి మృతి

-మొదటిపేజీ **తరువాయి :** హైదరాబాద్‌లో విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందాడు. నాదర్‌గుల్ నుంచి కాలేజీకి ద్విచక్ర వాహనంపై వెళుతున్న విద్యార్థి ప్రమాదవశాత్తు టిప్పర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని నాదర్‌గుల్ నివాసి వర్ధన్‌గా గుర్తించారు. వర్ధన్ బాలాపూర్‌లోని ఒక ప్రైవేటు కాలేజీలో ఐటీఐ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ద్విచక్ర వాహనంపై కాలేజీకి వెళుతుండగా టిప్పర్, ఆటో మధ్యలో నుంచి వాటిని దాటే ప్రయత్నంలో టిప్పర్ ముందు చక్రం కిందపడి మృతి చెందాడు. వర్ధన్ టిప్పర్‌ను దాటుదామనుకున్న సమయంలో ఆటో నిలబడి ఉంది. కానీ అంతలోనే ఆటో కదలడంతో బైక్‌ను కొద్దిగా టిప్పర్ వైపు తిప్పడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**-బ్రహ్మసూత్ర లింగ శివాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనమైన పూజలు**
**-శివనామ స్మరణతో మార్మోగిన మేడపల్లి గ్రామ శివాలయం**
**-అత్యంత పవిత్రమైన శివాలయం అని..... భక్తిశ్రద్ధలతో 9 వారాలు పూజలు చేస్తే**
**-కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం చేసే దేవుడని భక్తులు నమ్మకం**

నర్సంపేట ఫిబ్రవరి తెలంగాణపత్రిక

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్టు వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాదచార్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు....... ఈ సందర్భంగా శ్రీ శివ సాంబరాజు గురూజీ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో బ్రహ్మ సూత్ర గల శివలింగం .9./3/2023 రోజు శు బముర్తన ఉదయం 5:28 నిమిషాలకు ప్రతిష్టపన చేయడం జరిగినది, ఈ ప్రతిష్ట పన గురు పరంపరల ద్వారా తొమ్మిది నెలల తొమ్మిది రోజుల తొమ్మిది గంటలు తొమ్మిది నిమిషాల దీక్ష లో ఉండి బ్రహ్మసూత్ర గల శివ లింగాన్ని ప్రతిష్ఠాపన చేయడం జరిగినది, ఇదే స్థలంలో పూర్వం ఒక శివలింగం దొరకడం దైవ మాయ దానిని 14 సంవత్సరాలు అభిషేకం చేసిన తర్వాత స్వామివారు



సాక్షాత్కరించి బ్రహ్మ సూత్రం గల శివలింగంన్ని ప్రతిష్ఠంచిమని స్వామి వారు కోరగా బ్రహ్మ సూత్ర గల శివలింగంన్ని ప్రతిష్టించడం జరిగింది...ఇదెవలయంలో తొమ్మిది అఖండ జ్యోతులు నిరంతరం వెలుగుతుంటయని తెలిపారు....శ్రీ శివ సాంబరాజ గురూజీ యాదవ పాదాచార్య శివలింగ మఠం గా నామకరణం చేయడం జరిగిందని. తెలిపారు. ఇక్కడి లింగరూపిడిని, బ్రహ్మసూత్ర లింగం అని అంటారు క్రింది బ్రహ్మ మధ్యలో విష్ణువు అమ్మ వారి యోని స్వరూపము తర్వాత శివుడు కలిగి ఉన్న లింగాన్ని బ్రహ్మసూత్ర లింగంగా దర్శనం ఇస్తాడు. శివరాత్రి రోజున స్వామివారిని 16 రకాల సుగంధ్ర ద్రవ్యాలతో గంగ స్థానం చేయించడం జరుగుతుందని తిరిగి గుడికి తీసుకొచ్చిన తర్వాత



శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు........ఈ శివాలయంలో పూజలు చేస్తే కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారం చేసే దేవుడని గ్రామ ప్రజలు కొనియాడారు.........ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు శివ సాంబరాజు గురూజీ యాదవ పాదచార్య . సాహయ కార్యదర్శి సర్పంచ్ హర్రెం సాంబయ్య, అధ్యక్షులు పెరుమండ్ల బాబు గౌడ్ , ఉపాధ్యక్షులు తాడబోయిన స్వామి నాథ్, ప్రధాన కార్యదర్శి గాదం రాజు కుమార్ యాదవ్. కోశాధికారి పిల్లి సూరయ్య, అన్నదాత నీరెడ్డి రుచిత అవినాష్ అన్విత ముదిరాజ్, జెట్టి రజిత రవి పూజ ముదిరాజ్. వంగ అరుణ ఆగయ్య, వీరభద్ర స్వామి, భవాని లక్ష్మీనరసింహస్వామి యాదవ్. గాదం స్వప్న యాదవ్.. సంఘ పోషలు మాజీ ఎంపీటిసి,గాదం స్వామి, రాహుల్ శ్రీ తదితరులు పాల్గొన్నారు

# మొదటి విడత పరీక్షా ఫలితాలలో "అల్ఫోర్స్" కు పర్సంటైల్ పంట

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక)

అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు జెఈఈ మెయిన్ 2026 మొదటి విడత ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. టాపర్ సిహెచ్. లక్ష్మీహాసిని 99.94 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలిచారు.టాప్ స్కోర్లు: 99 పర్సంటైల్ కంటే ఎక్కువ మార్కులను 12 మంది విద్యార్థులు సాధించారు. 90 అంతకంటే ఎక్కువ పర్సంటైల్ సాధించిన వారి సంఖ్య 113. విద్యార్థులు: వి. శ్రేయ రెడ్డి (99.83), కె. ధనుష్ (99.82), పి. అక్షయ (99.74), బి.లిఖిత్ సాయి (99.61) అత్యుత్తమ స్కోర్లు సాధించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రాబోయే టీజీ ఈఏపీసెట్, జెఈఈ మెయిన్ రెండోవ విడత లో కూడా విద్యార్థులు ఇదే రకమైన విజయాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన అధ్యాపక, ఆధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గంభీరావుపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**– గజసింగవరం లో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు కేక్ కటింగ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి మొదట ఆయా గ్రామాల లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి మొక్కలు నాటారు అనంతరం మండల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని పురాతన దేవాలయం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జన్మదిన వేడుకలలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు సెస్ డైరెక్టర్ నారాయణరావు వివిధ గ్రామాలలోని బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ,మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత డిసెంబర్ 9న తన ప్రాణాన్ని పణంగా పెట్టి నిరాహార దీక్ష చేయడం వల్లే, తెలంగాణను సాధించడం జరిగిందని, కెసిఆర్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి సాధ్యమైందని, రైతంగాన్ని దృష్టిలో పెట్టుకొని కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించగానే పచ్చని పంట పొలాలతో తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని, విద్యార్థులకు ఉచిత విద్య, రైతన్నలకు రైతు రైతుబంధు, రైతు బీమా పథకాన్ని ప్రారంభించి ఐక్యరాజ్యసమితి ప్రశంసలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రాష్ట్రాలన్నిటిలో ఐటీ రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించడానికి కేటీఆర్ పాత్ర అమోఘమని, తెలంగాణలో సాగునీటి మిషన్ కాకతీయ, త్రాగునీరు కోసం మిషన్ భగీరథ,



పేదవారికి కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు తెలంగాణలో ప్రవేశపెట్టి ఉత్తమ ముఖ్యమంత్రిగా ఎన్నో ప్రశంసలు పొందిన కెసిఆర్ మరో మారు తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ గంభీరావుపేట ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు పెద్దవేణి వెంకట్ యాదవ్ నాయకులు గోగు లింగం యాదవ్ ఎగదండి స్వామి సింగారపు నాగరాజు గౌడ్ గ్యార దేవరాజ్ ఈరవేణి శివయ్య చేరాల వెంకటస్వామి గౌడ్ ధ్యానబోయిన రాజేందర్ రత్నాకర్ దండవేని మీను హైమద్ వీరబోయిన సంజీవ్ పిట్ల బాబు బరుకుటం తిరుపతి రమేష్ ఆనందం ఎగదండి అర్జున్ చిలుక ప్రశాంత్ పిట్ల శ్రీమతి కరువారి శంకర్ అక్కపెల్లి శిరీష వీరబోయిన శ్రావణి వహీద్ నాగారపు దేవేందర్ ఎగదండి రవి దోసల శంకర్ కొత్తపల్లి శ్రీనివాస్ దోసల వెంకట్రాజం కుతుబ్ కిషన్ గౌడ్ నర్సింగరావు బండ రమేష్ అల్లె సత్యం శ్రీధర్ తోపాటు వివిధ గ్రామాల లోని మండల గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణ

కోదాడ : ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక)

ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఆర్టీసీ విలీనం, మరియు యూనియన్ ల పునరుద్ధరణ లపై ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచినా ఆనేక పర్యాయాలు యూనియన్ లు వినతి పత్రాలు సమర్పించినా ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళవారం కోదాడ ఆర్టీసీ డిపో నందు జేఏసీ ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించి జేఏసీ ఆధ్వర్యంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్టీసీ జేఏసీ సిద్ధమైందన్నారు. ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా పనిభారం పెంచి ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గించి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టడం దుర్మార్గమని, ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇంకా జాప్యం చెయ్యడం చాలా సిగ్గుచేటని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు బుడిగ పుల్లయ్య, పీఎంయు వైస్ ప్రెసిడెంట్ జి. అంజయ్య, టిఎంయు రాష్ట్ర కార్యదర్శి, శ్రీ. సుంకరి శ్రీనివాస్,



టిఎంయు రాష్ట్ర కార్యదర్శి మరియు కోదాడ జేఏసీ నాయకులు కె.వి రత్నం టిఎంయు రాజశేఖర్, ఈ యు జీవి. స్వామి, ఈయు అబ్దుల్ రహీమ్, టీఎంయూ. బ్రహ్మం, ఈయు. జమాల్ గౌడ్, ఈ యు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోతంగల్‌లో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17.

పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లకు వార్డు మెంబర్లకు నేటి నుండి ఐదు రోజుల వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారని ఎంపీడీవో చందర్ తెలిపారు. నూతనంగా గ్రామపంచాయతీలో పాలకవర్గ సభ్యులు ఉప సర్పంచులు ఎన్నిక కావడంతో గ్రామపంచాయతీలోని విధి నిర్వహణ పట్ల ఆదాయ వ్యయము జనరల్ బాడీ సమావేశము బాడీ సమావేశం పై ఐదు రోజుల శిక్షణ తరగతుల్లో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించబడతాయన్నారు. గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ల బాధ్యత పాలకవర్గ సభ్యుల బాధ్యత పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చే విధులు ఖర్చు ఆదాయ వ్యయముల పై సమావేశాన్ని ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలని శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ ఆదాయం వ్యాయామం ఏ విధంగా ఖర్చు చేయాలని శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు వార్డు మెంబర్లు గ్రామాలలోని సమస్యలను గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చే సమస్యలను పరిష్కరించుటకు పలు మార్గాలను సులువుగా తీర్చుటకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో చందర్



ఎంపీఓ ఎంపీడీవో సిబ్బంది గంగాధర్ సచిన్ శిక్షణ నిర్వాహకులు శ్రావణ్ కుమార్ ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ నాగరాజ్ పోతంగల్ ఈవో యాదు వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు వార్డ్ మెంబర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



**– అడిషనల్ కలెక్టర్ మాధురి**

సంగారెడ్డి ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ మాధురి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు




లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్ వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఎం సివిల్ సప్లై అంబాదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ సందర్శించిన జిల్లా అధికార బృందం



ముధోల్:17ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి బృందం సభ్యులు గీత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకనం ఆధారంగా వేయబడిన అంతర్గత గుణములను బృంద సభ్యులు పరిశీలించి సర్టిఫికెట్ ను ప్రధానాచార్యులు సారథి రాజుకు అందజేశారు. రానున్న వార్షిక పరీక్షలపై పలు సలహాలు సూచనలను అందజేశారు. అనంతరం విద్యార్థులను పలు వివరాలను అడిగి బృంద సభ్యులు తెలుసుకున్నారు.

## సంగారెడ్డి లో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



సంగారెడ్డి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఇప్పుడు ఉన్నటువంటి పరిపాలన రేవంత్ రెడ్డి తప్పుడు పథకాలతో గెలిచి తప్పుడు ప్రచారాలతో డబ్బులతో కొని గద్దెక్కి తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లి ఇక మూడు సంవత్సరాలు పరిపాలించితే ఇంకా రెండు సంవత్సరాలు ఉంటదో ఉడుతది అన్నట్టుగా ఉందని ఆయన తెలిపారు. 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఆయన తెలుపుతూ ఈ కార్యక్రమంలో ప్రధాన పట్టణ కార్యదర్శి నరసింహులు, మరియు ఇతర నాయకులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పై మార్గ నిర్దేశం



ముధోల్:17ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలను విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి సంఘం ప్రచారక్ మన్యశ్రీ సుధాకర్ రెడ్డి మంగళవారం సందర్శించిపాఠశాల అభివృద్ధి పై మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనుకు న్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులలో విద్యాస్థాయిని తెలుసుకున్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన మా ర్కులను సాధించాలని సాధించా లన్నారు. అనంతరం నూతన భవన పనులను పరిశీలించారు. పాఠశాల సమితి ప్రబంధకారిణి సభ్యులతో సమావేశమై రవణ భవననిర్మాణ, విద్యా సంఖ్యాపరమైన విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి పత్రిక సంపా దకులు అన్నదానం సుబ్రమణ్యం, క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్య నారాయణ, విద్యాపీఠం పూర్వ విద్యార్థి పరిషత్ సహ సంయోజక్ సి. రాజారెడ్డి, విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్, జిల్లా అధ్యక్షులు నార్లపురం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, శైక్షణిక్ ప్రముఖ్ కలిమహంతి వేణుమాధవ్, పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూము పద్మశరత్ రెడ్డి..

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 17..



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అనూహ్య సంఘటనలు చోటు చేసుకు న్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. చైర్మన్గా తూము పద్మావతి ఎన్నిక కాగా వైస్ చైర్మన్ ఎంఐఎం మీ ర్ ఇలియాస్ అలీ కాంగ్రెస్ పార్టీ మరియు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం కలిపి 31 మంది మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుము పద్మా చైర్మన్ గా విజయం సాధించారు చివరి నిమిషములో సుదర్శన్ రెడ్డి తీసుకున్న కీలక నిర్ణయం ఎన్నికల ఫలితం పై ప్రభావం చూపినట్లు రాజకీయ పార్టీలు చర్చించుకుంటున్నాయి మొదట చైర్మన్ శరత్ రెడ్డి పేరు ప్రతిపాదించగా అనూహ్యంగా ఆయన స్థానంలో సతీమణి పద్మావతికి చైర్మన్ గా ఎన్నుకున్నారు. అయితే గతంలో చైర్మన్గా పనిచేసిన అనుభవము తూము పద్మవతి శరత్ రెడ్డికీ ఉందని అందుకే మున్సిపల్ కౌన్సిలర్ల మద్దతుతో ఆమెను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## జన్మదిన సందర్భంగా రక్తదానం చేసి అభిమానం చాటుకున్న సముద్రాల అనిల్ కుమార్

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వనిత ఆసుపత్రి లో ఉన్న నిండు గర్భిణికి అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ కావాలని గాలిపెల్లి కుమార్ కు సమాచారం ఇవ్వగ స్పందించిన ,కెసిఆర్ అభిమాని ఉప్పర్ మల్యాల గ్రామానికి చెందిన సముద్రాల అనిల్ కరీంనగర్ లోని ఆయుష్ బ్లడ్ బ్యాంకులో బి పాజిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగింది . పేషంట్ కుటుంబానికి ధైర్యాన్ని అందించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఆపద సమయంలో ఎవరికైనా బ్లడ్ అవసరం ఉన్న వచ్చి ఇవ్వడానికి ఇప్పించడానిమిఎప్పుడైన సిద్ధం గా ఉంటా, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్ డే సందర్భంగా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటామ్ చాలా సంతోషం గా ఉంది అని అన్నారు.తదుపరి కుమార్,అనిల్ ను, బిఆర్యస్ నాయకులు కరీంనగర్ యువకులు, పేషంట్ కుటుంబ సభ్యులు అభినందించారు.

## పెద్ద తూప్రా సాధన వృద్ధాశ్రమంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు.

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 16 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల్ పెద్దతుప్ర గ్రామం లో సదన్ వృద్ధాశ్రమంలో పెద్దతుప్ర బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యములో తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పుట్టినరోజు వేడుకలు గణంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పండ్లు పంపిని చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల్ పార్టీ అధ్యక్షుడు మోహన్రావు 5001/- వార్డ్ సబ్యులు డి నరేష్ 5001/- మొత్తం 10002/- రూపాయలు ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ చేతుల మీధుగ వృద్ధాశ్రమానికి అంధజేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ , రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు చిల్కమర్రి నరసింహ, మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు , మాజీ జెడ్పిటిసి భుర్కుంట సతీష్ గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్ , ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్ , వార్డ్ సబ్యులు డి.రాజు గారు, డి నరేష్, ఎన్. చెన్నకేశవ్ , ఎన్. అశోక్ , మాజీ ఉపసర్పంచ్ లు, వార్డ్ సబ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో



ముధోల్:17ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో శిరీష మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలు పనులు చేసే చోట వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పనులు చేసే కూలీలు తప్పనిసరిగా ఫోటోను దిగాలని అన్నారు. ఎ లాంటి అవకతవకలు జరగకుండా ఫోటో క్యాప్చర్ ను దిగాల న్నారు. అనంతరం టిఏ, ఎఫ్ఏలకుపలు సలహాలు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.

## సేవా కార్యక్రమాలు అభినందనీయం

నంగునూరు, ఫిబ్రవరి 17(తెలంగాణ పత్రిక):



మృతి చెందిన వారి స్మారకర్థం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని సిద్దిపేట జిల్లా నంగునూరు కేంద్రంలోని ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనరాజుల కిరణ్ జ్ఞాపకార్థం మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. నంగునూరుకు చెందిన రంగు సాయిరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థుల విద్యా భ్యాసానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనరాజుల కిరణ్ కుటుంబ సభ్యులు తరుణ్, రంజిత్ (భాను) పాల్గొన్నారు. మొదటి వార్డు సభ్యుడు గోనెపల్లి శివగౌడ్, గడ్డం సాయి శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయులు గిరి తిరుపతి, రాజు, అంబిక, వై.రాంగోపాలరెడ్డి, కొత్తపల్లి రవి, గందె రాజమౌళి, నగేశ్, మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. కిరణ్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

## జిల్లా ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలి.

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి17 ( తెలంగాణ పత్రిక)



ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో లభించుచున్న యూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థోస్కోపిక్ సర్జరీ సేవలు, 2ణ ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధియే మా ప్రభుత్వ లక్ష్యం

– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో సిఆర్ఆర్ నిధుల ద్వారా ద్వారా మంజూరైన 40 లక్షల మురికి కాలువ సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయంగా ఉంటూ అనంతరం గెలుపు ఓటమిలను పక్కనపెట్టి అభివృద్ధి లక్ష్యంతో మా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడం తోపాటు గ్రామాల అభివృద్ధికి కావాల్సిన నిధులను సమకూరుస్తుందని తెలిపారు రాజకీయాలలో గెలుపోటములు సహజమని ఎవరు గెలిచామని కాదు అభివృద్ధి నీ ముందుకు తీసుకు వెళ్తున్నామా లేదా అని ఆలోచనకొద్దీ పని చేస్తున్నట్లు తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని నిధులతోటి దమ్మన్నపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని పునరుద్ఘాటించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాం రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ హమీద్ వార్డు సభ్యులు ఎంపీడీవో మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అంటే ఒక ఉద్యమం, ఒక విజన్, యుగ ప్రభంజనం

– తెలంగాణ ప్రజల విశ్వాసం.. ప్రేరణ.. కేసీఆర్

– మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు,

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం, ప్రేరణ అయిన ప్రియతమ నేత కేసీఆర్ కు మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎక్స్ వేదికగా మంగళ వారం ట్వీట్ చేశారు. కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం, దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని, తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తికి కేసీఆర్ ప్రతిరూపం అని చెప్పారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిత్య సూర్యోదయమన్నారు. కేసీఆర్ ఒక ఉద్యమం, ఒక విజన్, యుగ ప్రభంజనం అని తెలిపారు. యావత్ తెలంగాణను ఏక తాటిపై నడిపి, ఉద్యమం పుట్టించి, ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం కేసీఆర్ దన్నారు."మీ అడుగులు ఆత్మగౌరవ పోరాటానికి దారులు చూపాయి. మీ ఆలోచనలు అణగారిన గుండెలకు ఆత్మబలాన్ని అందించాయి. మీ వ్యూహాలు ఆధిపత్య శక్తుల కుట్రల్ని పటాపంచలు చేశాయి. మీ పట్టుదల, మీ పరిణతి, మీ నిబద్ధత, మీ నిర్భీతి తరతరాల వివక్షా విద్రోహాల నుంచి తెలంగాణను విముక్తి చేశాయి" అని కేసీఆర్ ను ఉద్దేశించి పేర్కొన్నారు. ప్రతి తరానికి ఒక టార్చ్ బేరర్ ఉంటారని, కేసీఆర్ తెలంగాణకే టార్చ్ బేరర్ అని చెప్పారు. జీవిత ప్రయాణంలో కే సీ ఆర్ కేవలం తన మేనమామ మాత్రమే కాదన్నారు. అంతకు మించి తన సర్వస్వం అని చెప్పారు. కేసీఆర్ "మేనమామగా నన్ను ఆశీర్వదించారు. అపారమైన ప్రేమను పంచారు. రాజకీయంగా ఓనమాలు దిద్దించారు. విలువలు నేర్పించారు. ప్రజా సేవలో నన్ను తీర్చిదిద్దారు" అని రాశారు. ఉద్యమ నిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించుకున్న కేసీఆర్ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినమన్నారు. నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో కే సీ ఆర్ వర్ధిల్లాలని, జాతికి వారి నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిర్దేశం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

# ఫ్లడ్‌లైట్లకు శాశ్వత పరిష్కారం లేదా

భిక్కనూరు ఫిబ్రవరి17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )




భిక్కనూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైటింగ్ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీసిద్ధరామేశ్వర కమన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు తరచూ పనిచేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి వేడుకల సమయంలో కూడాకొన్ని లైట్లు పనిచేయకపోవడంతో భక్తులు చీకట్లోనే దేవాలయంకు దర్శనానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహాశివరాత్రి అయిపోయాక మరమ్మతులు చేపట్టడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గ్రామస్తుల ప్రకారం భిక్కనూరులో ఫ్లడ్ లైటింగ్ వ్యవస్థ మూడు నెలలకు ఒకసారి పనిచేయకుండా పోతోందని తెలిపారు.కొత్తగా ఏర్పాటు చేసే లైట్లుకూడా కొద్ది కాలంలోనే ఆగిపోతున్నాయని వారు వాపోతున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సమస్యను పరిష్కరించకుండా, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. వచ్చే జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఈసారి అయినా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యమైన పరికరాలతో సమగ్ర లైటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి, నిరంతర నిర్వహణకు ప్రత్యేక బృందాన్ని నియమించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం విద్యుత్ మరియు పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేసి, భిక్కనూరులో ఫ్లడ్ లైటింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర (గాంధీనగర్) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యను సక్రమంగా అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని ఉపాధ్యాయులను అభినందించిన ఆయన, విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉచిత పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు షాకీర్‌ను శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్‌తో



పాటు ఉపాధ్యాయ బృందం, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి క్రైస్తవులకు ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక**

ఖమ్మం నగరం: ప్రపంచ వ్యాప్తంగా ప్రభువైన యేసుక్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులకు విభూది బుధవారం, భస్మ బుధవారం అనే సాంప్రదాయం కొనసాగుతుంది గత 100 సంవత్సరాలుగా క్రీస్తు మరణానికి ముందుగా 40 రోజులు క్రైస్తవులకు ఉపవాస దీక్షల ప్రారంభం ఆయన ప్రభువైన యేసుక్రీస్తు సిలువ మరణం వరకు కొనసాగే ఈ భస్మ బుధవారం విభూది బుధవారం అని అంటారు. ప్రపంచ మానవాళి కోసం 2000 సంవత్సరముల క్రితం క్రీస్తు ప్రభువు వారు ఈ లోకానికి వచ్చి ఎంతోమందికి సువార్త సేవ చేసి రోగులను స్వస్థపరిచి ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చి అనేక మందికి ఒక ఆదర్శ వంతుడుగా జీవించి తన జీవిత ప్రయాణంలో ఈ లోకంలో 33½ సంవత్సరాలు బ్రతికి చివరకు ఆయన ప్రపంచ మానవాళి కోసం సిలువపై ఆయన బలిదానం చేశారు ఆ బలిదానం ప్రకారము ఈనాడు ప్రపంచ క్రైస్తవులు ఆయన మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ విభూది బుధవారం భస్మ బుధవారం అనే సాంప్రదాయం తో 40 రోజులు క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు చేస్తారు ఇదే తరుణంలో క్రీస్తు ప్రభువు ప్రపంచ మానవాళి కోసం సిలువపై ఆయన పొందిన దెబ్బలపై ప్రపంచ మానవాళికి విముక్తి ప్రపంచ మానవాళికి శాంతి సమాధానం ఆయన చూపించిన



ప్రేమ కరుణ ప్రపంచ మానవాళికి విముక్తి క్రీస్తు సందేశం వారు సిలువ పై పలికిన ఏడు మాటలు తండ్రి మీరేమి చేయుచున్నారు వీరు ఎరగరు గనుక వీరిని క్షమించండి అని క్రీస్తు చూపించిన ప్రేమతో ప్రపంచ దేశాలు ఆయనను గుర్తు చేసుకుంటూ నేటి నుండి క్రైస్తవులకు ప్రపంచవ్యాప్తంగా సిలువ ధ్యాన ఉపవాస దీక్షలు ప్రారంభం కాబోతున్నవి

# మేడ్చల్‌లో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**తెలంగాణ పత్రిక, మేడ్చల్:**

తెలంగాణ మలిదశ ఉద్యమంతో సమాజాన్ని చైతన్య పరిచి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు, తెలంగాణ రాష్ట్ర స్వాప్నికులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదిన వేడుకలు మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ 72వ పుట్టినరోజుకు సూచికగా ఏర్పాటు చేసిన 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎటువంటి అభివృద్ధికి నోచుకోని తెలంగాణ ప్రాంతాన్ని మలిదశ ఉద్యమంతో జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రావతరణ తర్వాత పదేళ్లలో అన్ని రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం



చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముకుందాపురంలో పశు వైద్యశిబిరం

**– పాడిపశువుల ఆరోగ్యంపై రైతులకు అవగాహన**

**దమ్మపేట, ఫిబ్రవరి 17, తెలంగాణ పత్రిక.**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడిపశువులకు సంభవించే వివిధ రకాల వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం ముకుందాపురం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ సోయం లక్ష్మీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ తేజ రాణి మాట్లాడుతూ పాడిపశువులకు గర్భకోశ సంబంధిత సమస్యలు, ఎదకురాని పాడి గేదెలను పరీక్షించి తగిన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే లేగ దూడలకు నత్తల నివారణతో పాటు పౌష్టికాహారం కోసం అవసరమైన మందులు అందజేస్తున్నామని చెప్పారు. వివిధ కాలాల్లో మూగజీవు లకు వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం సర్పంచ్ సోయం లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పాడిపశువులను పెంచడం ద్వారా రైతులకు రెండవ ఆదాయ వనరు లభిస్తుందని, ముఖ్యంగా మహిళలు పాడి పరిశ్రమపై ఆధారపడు తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు




సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరువాత వి.ఏ.ఎస్ డాక్టర్ వై. శ్యాంబాబు రైతులకు పశువులకు సంబంధించిన మందులు, పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ చెన్నారావు, గోపాలమిత్రాలు ఆర్ వెంకటేశ్వరావు, జి రవి వెంకటేశ్వర్లు, రైతులు గోపయ్య, నరసయ్య, రవి, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ గ్రామంలో ట్రైనీ గ్రూప్ వన్ అధికారులు పరిసరాలను పరిశీలన

**వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):**

శిక్షణలో భాగంగా గ్రూప్ వన్ అధికారులు మాసాయిపేట మండల పరిధి రామంతపూర్ గ్రామాన్ని మంగళవారం స్పందన, నిఖిల్ కుమార్, విద్య కుమార్, జస్వంత్ రాజ్, లోకేష్, దీక్షిత సందర్శించారు. రామంతపూర్ గ్రామంలో జరుగుతున్న పనులను పాఠశాలల పనితీరు పారిశుద్ధ్యం తదితర వాటిని పరిశీలించి ఎంపీడీవో విగ్నేశ్వరుని అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న పాఠశాలను పరిశీలించి విద్యార్థులను పలు సమస్యలు విద్య వాటిపై అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ అందరి బాగోగులు అడిగి తెలుసు కున్నారు. మీ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంతా బాగుందా పారిశుద్ధ్య లోపం ఏమైనా ఉందా మీ అవసరాలకు తగ్గ భవనాలు ఉన్నాయా ఇంకేమీ కట్టడాలు కావాలి జరుగుతున్న కట్టడాలను వివరాలను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మ దిన వేడుకలు



**నంగునూరు, ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):**

బీ ఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండలం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వారి సెంటిమెంట్ దేవాలయం కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసుకొని పుట్టినరోజు సంబరాలు చేసి పుట్టిన రోజు సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేముల వెంకటరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, కోల రమేశ్ గౌడ్, కూతురు రాజిరెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రంగు రాజు, కమాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ను ఘనంగా సన్మానించినపాలమాకుల జంగయ్య.



**రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక.**

కొత్తగూడెం మేయర్ పీఠాన్ని గెలిపించడంలో కృషి చేసి పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా ప్రయత్నం చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కునంనేని సాంబశివరావుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య, రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రబలింగం భాతరాజు నరసింహ శేర్లింగంపల్లి పార్టీ మండల కార్యదర్శి కే చందు యాదవ్ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి గండిపేట మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి కుమార్ ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు తుపాకుల రాములు నరేష్ నాయక్ సీనియర్ నాయకులు శంకరయ్య శంకర్ నాయక్ వెంకటేష్ గౌడ్ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నర్రగిరి టపాసులు పేల్చారు.

## చిన్నశంకరంపేటలో కెసిఆర్ జన్మదిన వేడుకలు.



**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను చిన్నశంకరం పేటలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం. తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ జన్మదినంను పురస్కరించుకొని బారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు . కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు,మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, పిఎసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి హేమ వెంకటేశం, స్వామి, చాకలి నవీన్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలన పేరుతో ప్రజలను మోసగించొద్దు

**మోతె , ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక**



ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసగించవద్దు అని మోస కారి మాటల తో ప్రజలను మోసం చేయవద్దని బిఆర్‌యస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వ రావు అరె లింగారెడ్డి లు అన్నారు మంగళవారం మండల కేంద్రంలో బి ఆర్ యస్ మండల అధ్యక్షులు శీలం సైదులు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 72 వ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కె సి ఆర్ ప్రజలకు చేసిన అభివృద్ధి పనులతో ప్రతి ఒక్కరి హృదయాలలో నిలిచిన నాయకుడని మళ్ళీ కె సి ఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటు న్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండాల గంగులు మూడు కృష్ణ శ్యామ లేటి కోటేష్ శంకర్ నాయక్ బి ఆర్ యస్ మండల కార్యదర్శి మద్ది మధు సుదన్ రెడ్డి సతీష్ పిట్టల నాగేష్ ఇండ్ల వెంకటేశం కృష్ణ ముత్తయ్య సైదులు బొక్క ఉపేందర్ రెడ్డి లచ్చుమల్ల యశోద దోసపాటి రాము తరుణ్ నవీన్ ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## స్థల పరిశీల చేస్తున్న అధికారులు.



నడిగూడెం ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)

నడిగూడెం మండల కేంద్రంలో నిర్మించ నున్న ప్లాస్టిక్ వేస్టేజ్ మేనేజ్మెంట్ గోడం నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలమును పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ హర్ష నడిగూడెం తహసిల్దార్ రామకృష్ణారెడ్డితో కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట ఎంపీఓ విజయ లక్ష్మి, ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమా రాణి, జిపిఓ కోటయ్య,రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన సదస్సు




కామారెడ్డి , ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మంగళవారం కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి టి. నాగరాణి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దేవునిపల్లి గ్రామంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు అర్థమయ్యే రీతిలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్అంశంపై అవగాహన కల్పించారు. భద్రత కలిగించే స్పర్శ గుడ్ టచ్, భయం లేదా అసౌకర్యాన్ని కలిగించే స్పర్శ బ్యాడ్ టచ్ అని పిల్లలకు వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పాలని సూచించారు. అలాంటి విషయాలను దాచుకోవద్దని, నిజం చెప్పిన పిల్లలను చట్టం రక్షిస్తుందని ఆమె ధైర్యం కల్పించారు. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే 'కాదు' అని చెప్పే ధైర్యం మీకు ఉండాలి. భయపడకండి, మీరు ఒంటరివారు కారు అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, మంచి ప్రవర్తనతో ఉన్నప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్య అనేది జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధమని ఆమె పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు చైల్డ్ హెల్ప్లైన్ 1098 కు లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లీగల్ ఎయిడ్ హెల్ప్లైన్ 15100 కు కాల్ చేయవచ్చని తెలిపారు. తదనంతరం పాఠశాల ప్రాంగణం, మధ్యాహ్న భోజన వివరాలు, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి స్రవంతి, డీసీపీవో, ఎల్లయ్య, ఎంఈఓ కామారెడ్డి ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు స్వర్ణలత , సాధన స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక.




తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం టి ఆర్ ఎస్ఎంఎ రాజేంద్ర నగర్, రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక క్రీడల బహుమతుల ప్రధానోత్సవం 2025-26" కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసర మని పేర్కొన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో జట్టుకట్టే తత్వం, నాయకత్వ లక్షణాలు ,ఓటమిని స్వీకరించే ధైర్యం అలవడతాయని ఆయన తెలిపారు. సంస్థ విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ఎంఎ సంఘం ప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక):

బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ప్రధాన వీధుల్లో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షులు కార్యకర్తలతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాయిపేట్ మధుసూదన్ రెడ్డి వెల్దుర్తి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంచ భూపాల్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజల కలలను సాకారం చేసిన మహానేత కేసిఆర్ అని కొరియాడారు. తెలంగాణ కోసం చేపట్టిన దీక్షలు ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసిఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని తెలిపారు. మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాట్లాడుతూ రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు సాగు తాగునీరు అందించడమే కాకుండా కా ళేశ్వరం వంటి మహాత్తర ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని వివరించారు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు పట్టణాలు



అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్వేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు, శాకారం శ్రీనివాస్ గౌడ్, రమేష్ గుప్తా ,అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బబ్బురి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు శేఖర్, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యం గౌడ్, మరియు వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 2027 గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పనుల పై పరిశీలన

ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17



గోదావరి నది తీరంలోని ధర్మపురి, రాయపట్నం, కోటిలింగాల పుష్కర ఘాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.2027లో జులై 23 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, రోడ్లు, ఘాట్లు, విద్యుత్, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ధర్మపురి పట్టణానికి, కోటిలింగాల ఆలయాలకు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని, లింక్ రోడ్లు ఏర్పాట్లు,అవసరమైన చోట ఘాట్ల నిర్మాణం చేయాలని అధికారులకు వివరించారు.పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు ముందస్తుగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒకే రోజు రెండు లక్షల పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని తెలిపారు.పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి,వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పనుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు.ధర్మపురి పట్టణంలోని గోదావరి నది మరియు గోదావరి నది ప్రాంత ఘాట్లను పుష్కర ప్రాంతాలను, రాయపట్నం, కోటిలింగాల పుష్కర ఘాట్లను పరిశీలించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో వైద్య ఆరోగ్య శాఖ,పర్యాటక, పోలీసు శాఖ,నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో, ఈ.ఈ లు, డి.ఈ లు ధర్మపురి టెంపుల్ ఈవో, ఎమ్మార్వోలు , మున్సిపల్ కమిషనర్, ఎంపిడివోలు, ఏ.ఈ లు సంబంధిత అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ

- పూరీ తీరాన కేసీఆర్ జన్మదిన వేడుకలు
- ఒడిశా రాష్ట్రంలో జన్మదినం సందర్భంగా కేసీఆర్ సైకత శిల్పం
- ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్
- తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం
- హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్
- తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అంటూ సైకత శిల్పంలో ఏర్పాటు
- పూరీ తీరాన ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్
- పర్యాటకులను ఆకట్టుకుంటున్న కేసీఆర్ సైకత శిల్పం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 17,(తెలంగాణ పత్రిక)




తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ, భారాస అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన సైకతం శిల్పంను ఏర్పాటు చేశారు. భారాస అధినేత కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సైకత శిల్పంలో హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్. తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అంటూ రాశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం ఇచ్చేలా సైకత శిల్పంలో ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో తెలంగాణ రక్షణ కొరకు మరో ఉద్యమం దిశగా అడుగులు వేస్తున్నట్లుగా రూపొందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణను సాధించి, అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, ఆయురారోగ్యాలతో కేసీఆర్ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలను చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పూరీ తీరాన పర్యాటకలను కేసీఆర్ సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. టూరిస్ట్ లు సైకతం శిల్పం వద్ద ఫోటోలు దిగుతూ కేసీఆర్ కి జన్మదిన వేడుకలను తెలుపుతున్నారు..

# జీవామృతం ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలు

**నర్సంపేట/దుగ్గొండి/ ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక**

దుగ్గొండి మండలం లోని రాజ్య తండా గ్రామం లో మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్ మాట్లాడుతూ జీవ రసాయన ఎరువుల అయినా ట్రైకోడర్మా, సుడోమోనాస్ జీవామృతం తయారీ ,ఉపయోగించడం వలన కలిగే ప్రయోజనాలు వాడే విధానాన్ని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భారతి,సర్పంచ్ రైతులు పాల్గొనడం జరిగింది.

సుడోమోనాస్ సూడోమొనస్ ఫ్లోరోసెన్స్ ట్రైకోడెర్మా వైరాడ్ వన ఎరువులు/శిలీంధ్ర నాశకాలు, వరి, మొక్కజొన్న పంటల్లో తెగుళ్ళ నివారణకు, మట్టి ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇవి హానికర శిలీంద్రాలను పోటీపడి, ఆక్సిన్ వంటి హార్మోన్లు ఉత్పత్తి చేసి పంట పెరుగుదలను పెంచుతాయి.

సుడోమోనాస్ వాడకం

విత్తన శుద్ధి: 1 కేజీ విత్తనానికి 5-10 గ్రా ం 5% చక్కెర నీరు, 5-6 గంటలు నానబెట్టి విత్తడానికి.

వరి: గ్రానోమోనాస్ తెగు (షెత్ బ్లైట్) నివారణకు; నారు మడిలో 10 లీటర్ల నీటికి 500 గ్రా, అరగంట నానబెట్టి.

మొక్కజొన్న: వేరు కుళ్ళు, ఎండు తెగుళ్ళు నివారణకు; ఎకరానికి 1 కేజీ 100 లీటర్ల నీటితో 1-2 సార్లు స్ప్రే, పంట 1-2 నెలలకు.

మట్టి: పశువుల ఎరువుతో కలిపి దుక్కిలో.

ట్రైకోడెర్మా వాడకం

విత్తన శుద్ధి: 1 కేజీ విత్తనానికి 5 గ్రా పొడి.

వరి: ఎండు తెగుళ్ళు, నారు కుళ్ళు నివారణకు; నారు మడిలో చదరపు మీటరుకు 10-15 గ్రా, వేర్లు ముంచి నాటడం.

ఘనజీవామృతం తయారీ

100 కేజీల పశువుల పేడ, 4-5 లీటర్ల ఆవు మూత్రం, 2 కేజీల పప్పు పిండి (శనగ, ఉలవలు), 2 కేజీల బెల్లం, పిడికెడు జీవమున్న మట్టిని నీడలో కలిపి ముద్దగా పిసుకుని 7-10 రోజులు



ఆరబెట్టాలి. పూర్తిగా పొడిరూపంలో మారిన తర్వాత గోనె సంచుల్లో నిల్వ చేయాలి; 6 నెలల వరకు ఉంటుంది.

జీవామృతం తయారీ

10 లీటర్ల ఆవు పేడ, 10 లీటర్ల మూత్రం, 2 కేజీల పప్పు పిండి, 2 కేజీల బెల్లం, పిడిక పూట మట్టిని 200 లీటర్ల నీటిలో కలిపి 2-3 రోజులు కదిలేస్తూ ఉంచాలి. ఇది ద్రవ రూపంలో ఉంటుంది.

బీజమృతం తయారీ

జీవామృతంలో బంగారం రసం (1 గ్రాము), ల? (250 గ్రాములు) కలిపి బీజాలను 24 గంటలు నానబెట్టి ఆరబెట్టాలి. ఇది బీజాల చికిత్సకు ఉపయోగపడుతుంది.

ఉపయోగాలు

ఘనజీవామృతం: దుక్కిలో 200-250 కేజీలు, పంట వేసిన 30 రోజుల తర్వాత మరోసారి తేమఉన్న భూమిలో వేసి కలపాలి.

జీవామృతం: 2-3 లీటర్లు ఎకరానికి పొలంలో చల్లాలి లేదా ఆకుపచ్చలకు.

బీజమృతం: విత్తు ముందు బీజాలను పూతపొట్టు చేయడానికి.

ఇవి భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని కాపాడుతూ అధిక దిగుబడి ఇస్తాయి.

వరి పంటలో వాడకం

ఘనజీవామృతం: దుక్కిలో ఎకరానికి 400 కేజీలు (నాటిన 20, 40 రోజులకు); మొత్తం 1000-1500 కేజీలు పశువుల ఎరువుతో కలిపి.

జీవామృతం (స్ప్రే): ఎకరానికి 50 లీటర్లు 100-200 లీటర్ల నీటితో కలిపి, నాటిన 20, 35, 50, 65 రోజులకు పిచికారీ చేయాలి.

భూమి పార్చడం: 200 లీటర్లు నీటితో కలిపి 30, 50, 65, 80 రోజులకు 4 సార్లు.

బీజమృతం: విత్తు ముందు 5 లీటర్లు 25-30 కేజీల విత్తనానికి.

మొక్కజొన్న పంటలో వాడకం

ఘనజీవామృతం: దుక్కిలో ఎకరానికి 400 కేజీలు, నాటిన 20-40 రోజులకు.

జీవామృతం (స్ప్రే): వడకట్టి 200 లీటర్ల నీటితో 3-4 సార్లు పంట దశల్లో పిచికారీ; ప్రతి 15 రోజులకు 200 లీటర్లు.

భూమి పార్చడం: నీటి తడులతో 200 లీటర్లు 3-4 సార్లు.

బీజమృతం: నారుమడి లేదా విత్తు శుద్ధికి.

స్ప్రే పద్ధతి (వరి పంట)

జీవామృతం: 5 లీటర్లు 100-200 లీటర్ల నీటితో కలిపి, నాటిన 20, 35, 50, 65 రోజులకు ఆకులపై పిచికారీ చేయాలి.

ఘనజీవామృతం: మట్టిలో కలపాలి; స్ప్రేకు వడకట్టి నీటితో కలిపి (200 లీటర్లు ఎకరానికి) 3-4 సార్లు.

సమయం: మధ్యాహ్నం నీడ లేదా సాయంత్రం; భూమి తేమఉండాలి.

స్ప్రే పద్ధతి (మొక్కజొన్న పంట)

జీవామృతం: 5-10 లీటర్లు 200 లీటర్ల నీటితో, వడకట్టి 15 రోజుల తో 3-4 సార్లు ఆకులపై స్ప్రే.

ఘనజీవామృతం: దుక్కి 400 కేజీలు ం పైపాటు 200 కేజీలు; స్ప్రేకు వడకట్టి ఉపయోగించాలి.

డ్రిప్/స్ప్రింకుల్: వడకట్టిన ద్రవాన్ని వాడవచ్చు.

తెగుళ్ళ నుడి నివారణ

ఈ అమృతాలు మట్టిలో వొంబెస్ (ఆర్ద్ వొంబెస్) వంటి సూక్ష్మజీవులను పెంచి, మొక్కలకు పోషకాలు అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తెగుళ్ళ నుడి (ఫంగల్ డిసీజ్) వాతావరణానికి ఎదుర్కొనేలా మొక్కలు బలపడతాయి; రసాయనాలకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయి.

# రాదన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన కారణజన్ముడు కేసీఆర్

**కేసీఆర్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే కేసీఆర్**

**10 ఏళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం**

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ విధ్వంసం**

**నల్లబెల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**బర్త్ డే కేక్ కటింగ్, ఉపాధి కూలీలకు అరటి పండ్ల పంపిణీ**

**నల్లబెల్లి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండల కేంద్రంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని భారత్ రాష్ట్ర సమితి బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి సంక్షేమ--అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో బాణాసంచా పేల్చి భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం పెద్ద చెరువు సమీపంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పండ్ల పంపిణీ చేసి, వారి పట్ల పార్టీకి ఉన్న సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , సర్పంచులు నాగెల్లి జ్యోతి, పులి రమేష్, మచ్చిక రవి, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ ఇన్చార్జులు గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, సట్ల శ్రీనివాస్ గౌడ్,మండల సర్పంచుల ఫోరం మాజీ చైర్మన్ నాన్న బోయిన రాజారాం యాదవ్ మాజీ సర్పంచులు గుండాల కుమార స్వామి, గన్నె బోయిన చేరాలు, ఊరటి అమరేందర్, గోనెల పద్మ నరహరి, మాజీ ఎంపీటీసీ లు జన్ను జయరావు , వైనాల వీరస్వామి, పోడేటి ప్రకాశం, పాలెపు రవీందర్ రావు, నల్ల బెల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగెల్లి శ్రీనివాస్, మద్ది మేడారం మాజీ చైర్మన్ చిట్యాల సీతారాం రెడ్డి, బోట్ల పవన్, పాండవుల రాంబాబు, వార్డు సభ్యులు







నాగేల్లి అనిల్, కనకం నవీన్, మాజీ ఉప సర్పంచ్ దాసరి నాగేశ్వర్ రావు, గుండాల శ్రీశైలం, పోతునూరి సుభాష్, బూస సదయ్య, వేల్పుల రవి, మైల గాని సురేష్, గోల్య, సురేందర్, పుట్ట రవి, చందర్, రాజు యూత్ నాయకులు మేడిపల్లి రాజు, సద్దాం, మధు, రెడ్డి ప్రశాంత్, గుండాల సుమన్, పెండ్యాల మహేందర్, కొత్తపల్లి రామ్ నర్సయ్య లతో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిప్పాపూర్‌లో పులి భయం

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో పులి సంచారం గ్రామస్తుల్లో భయాందోళనకు గురిచేసింది.సుధాకర్ అనే రైతు చెందిన నాలుగు ఆవులను పులి చంపిన ఘటన మంగళవారం వెలుగుచూసింది. ఉదయం పశువులు మృతిచెందినట్లు గుర్తించిన రైతులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పులి అడుగుజాడలను పరిశీలించారు. గ్రామ సమీపంలోని పొలాలు, చెరువుల వైపు పులి సంచరించిన ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించి గాలింపు చర్యలు ప్రారంభించారు. పులి ఇంకా పరిసర ప్రాంతాల్లో ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.పులి కదలికలను పర్యవేక్షించేందుకు ఇప్పటివరకు మూడు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవసరమైతే మరిన్ని కెమెరాలు, బోనులు ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రివేళలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు.డీఎఫ్‌వో బాలమణి ఆధ్వర్యంలో ఎఫ్ఆర్‌వోలు కల్పనాదేవి, కలేమొద్దీన్, సెక్షన్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్ తదితరులు గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. పులిని గుర్తించే వరకు గ్రామ పరిసరాల్లో నిఘా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు



# హెచ్ ఐవీ పై అవగాహనలో భాగస్వాములవుతాం



**కామారెడ్డి, పిబ్రవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో వై ఆర్ జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ ఐవీపై అవగాహన , నివారణపై అడ్వకసీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లింక్ వర్కర్ డీఆర్పీ సుధాకర్ మాట్లాడుతూ.. హెచ్ ఐ వీ, సుఖ వ్యాధులు , టీబీ నివారణ విషయంలో తమ సంస్థ తరపున అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆయా వ్యాధులపై సందేహాల కోసం 1097 కు ఫోన్ చేయాలని తెలిపారు. గ్రామంలో ఆయా వ్యాధుల నివారణకై గోడ రాతలతో ప్రచారం చేయటానికి పాలకవర్గ సభ్యులు తమ విరాళంతో సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ భీమాయల లక్ష్మి రాజు,ఉప సర్పంచ్ స్వప్న లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్లు మాట్లాడుతూ గ్రామంలో హెచ్ఐవి నివారణలో తమ వంతు భాగస్వామ్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన డా. నీరంజాన్ , లింక్ వర్కర్ స్కీం సూపర్వైజర్ జ్యోతి, లింక్ వర్కర్ వరలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కారు దగ్ధం



**సదాశివనగర్, ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక):**

హైదరాబాద్ నుండి నిజామాబాద్ వైపుకు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు మంటల్లో దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు.సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై నిజామాబాద్ వైపు వెళుతున్న కారు అదుపుతప్పి కామారెడ్డి వైపు వెళ్తున్న లారీని ఢీ కొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు.కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు కాగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.అతివేగమే ప్రమాదానికి కారణమైనట్లు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి ఎస్సై పుష్పరాజ్ చేరుకుని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ట్రాఫిక్ ను నియంత్రించారు.

# ఉమామహేశ్వర దేవాలయం 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో దేవుళ్ల దర్శనం

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక)**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఉమామహేశ్వరి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా 22 వార్షికోత్సవ సందర్భంగా ఆలయం నుండి గ్రామ పురోహితుడు దొర్భల కాశీనాధ శర్మ.గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ వార్డు మెంబర్లు ఆధ్వర్యంలో గ్రామ ప్రదక్షణ అంటే గ్రామంలోని దేవుళ్లను. దేవతలను దర్శించుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వాస్తవ్యులు ఎర్రమల్లి సుధాకర్ పెద్దమల్లి నాగరాజు ప్రభాకర్ ఉమామహేశ్వరి భజన మండలి భక్తులు యక్షగాన భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేసుకుంటూ గ్రామంలోని సకల దేవతలను గ్రామ ప్రజలతో దర్శించుకోవడం జరిగింది.



# ' ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు'

**-పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అబ్బురపరిచిన కేసీఆర్**



సదాశివనగర్, ఫిబ్రవరి17(తెలంగాణ పత్రిక):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను సదాశివనగర్ మండలం మర్కల్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా ఇరిగి పర్షరాములు ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగలగూడెం అంబేద్కర్ యువజన సంఘం 10మంది తో కూడిన నూతన కమిటీనీ మంగళవారం రోజున ఎన్నుకున్నారు అధ్యక్షులు ఇరిగి పర్శరాములు ఉపాధ్యక్షులు బర్కుటం తిరుపతి ప్రధాన కార్యదర్శి శనిగరపు శ్రీనివాస్ కోశాధికారి ఏరోళ్ల శంకర్ సంయుక్త కార్యదర్శులుగా ఇరిగి ప్రవీణ్ శనిగరపు ప్రవీణ్ సలహాదారులు ఏరోళ్ల భీమ్ రామ్ ఇరిగి ఎల్లయ్య కార్యవర్గ సభ్యులుగా ఇరిగి నర్సింలు బాలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పరశురాములు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం పాటుపడతారని తెలిపారుద.

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం

**ప్రొహిబిషన్ డివిజన్ అధికారి నరేష్ రెడ్డి**

నర్సంపేట ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏ ఈ ఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావలసి ఉంటుంది అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# శ్రీరంగాపూర్ నుండి. పెబ్బేరుకు షట్టల్ బస్సు నడిపించాలి

**వనపర్తి డిపో మేనేజర్ ను కలిసిన్న మండల నాయకులు**




తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 17 ఫిబ్రవరి 2026

శ్రీరంగాపూర్ నుంచి పెబ్బేరు వరకు సెటిల్ బస్సు నడిపించాలని మండల నాయకులు అధికారులను కోరారు సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణకారి కాజా బి ఆర్ ఎస్ నాయకులు బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు ఆరు వెంకటస్వామి వనపర్తి డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. శ్రీరంగాపూర్ లో ఉండేటటువంటి శ్రీ రంగనాయక స్వామి పుణ్యక్షేత్రానికి ఎంతో మంది భక్తులు వచ్చిపోతూ ఉంటారు. బస్సు సౌకర్యం లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు. అలాగే శ్రీరంగాపూర్ మండలం కావడం వలన సౌకర్యాల నిమిత్తం పెబ్బేరు పోయి రాక తప్పని శ్రీరంగాపూర్ ప్రజలకున్న సమస్య ఈ రెండింటిని దృష్టిలో ఉంచుకొని టీ జి ఎస్ ఆర్ టి సి వనపర్తి డిపో వారు వీలైనంత తొందరలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. మార్చి నుండి జరిగే జాతర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని శ్రీరంగాపూర్ మండల నాయకులు కొరారు.ఈ కార్యక్రమంలో, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా, సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, దీ=ూ మండల అధ్యక్షుడు =.వెంకటస్వామి, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ప్రధాన రహదారిపై నిద్రిస్తున్న యువకుడు..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 17 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని ఆదివారం వైన్ షాప్ సమీపాన జమ్మికుంట -కరీంనగర్ ప్రధాన రహదారి పై జమ్మికుంట కు వెళ్లే మార్గం వైపు, మద్యం అధికంగా సేవించి అచేతనంగా, కార్ సైడ్ కి పార్కు చేసి, కారు వెనకాలే రోడ్డుపై నిద్రిస్తున్న దృశ్యం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని ఓ గ్రామానికి చెందిన 4గురు యువకులు మద్యం సేవించడానికి వైన్ షాప్ కు రావడం జరిగిందని, ముగ్గురు వైన్ షాప్ ఉన్నారని, మద్యం మత్తులో రోడ్డుపై నిద్రిస్తున్న యువకుడ్ని వాహనదారులు ప్రశ్నించగా, వారిపై నానా




దుర్భాషలాడడం జరిగింది. యువత మద్యం మత్తులో ఎలా చెడిపోతున్నరో అనడానికి నిదర్శనంగా ఈ సంఘటన మారిపోయింది. గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, వైన్ షాపులలో యువకులు ఇష్ట రాజ్యాంగ మద్యాన్ని సేవించడం వల్ల, అచేతనంగా మారిపోయి, రహదారులపై ప్రమాదాలకు కారణమవుతూ, వారి కుటుంబాలను, ఇతరుల కుటుంబ జీవితాలను మందుబాబులు నాశనం చేస్తున్నారని, జిల్లా అధికారులు, పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం అమ్మకాలపై నియంత్రణ చేపట్టి, ప్రమాదాల నివారణలో మండల ప్రజలకు సహాయపడాలని కోరుతున్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డితీరుపై కాంగ్రెస్ నిప్పులు

**వీధి రౌడీలా మాట్లాడుతున్నావు.. నీ బండారం బయటపెడతాం!'**

**కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకు లు**

కామారెడ్డి, ఫిబ్రవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. మున్సిపాలిటీ చేజారిందన్న ఫ్రస్టేషన్‌లో ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని, ప్రజాప్రతినిధి హోదాను మరచి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.దమంగళవారం కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, డిసిసి మాజీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేశారు.షబ్బీర్ అలీపై ఆరోపణలు చేస్తే సహించం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. “షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు చట్టబద్ధంగా డబ్బులు చెల్లించి భూములు కొనుగోలు చేశారు తప్ప, ఎవరినీ బెదిరించి కబ్జాలు చేయలేదు. షబ్బీర్ అలీ గారి కాలి గోటికి కూడా సరితూగని వ్యక్తివి, నీవు చిల్లర మాటలు మాట్లాడటం మానుకోవాలి. మర్యాద తప్పితే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్తారు” అని



హెచ్చరించారు. ఎమ్మెల్యే ‘కబ్జాల’ చిట్టా ఇదే.. (ఆధారాలతో సహా)! మ్మెల్యే వెంకటరమణారెడ్డి గత చరిత్రను సాక్ష్యాధారాలతో సహా కాంగ్రెస్ నాయకులు ఎండగట్టారు: రిటైర్డ్ ఉద్యోగుల భూమి కబ్జా: తన విద్యాసంస్థ పక్కన ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల భూమిని కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టారని, కోర్టు ఆర్డర్లను సైతం లెక్కచేయకుండా 30 వేల గజాల భూమిని బెదిరించి 3 వేల గజాలకు తగ్గించలేదా? అని ప్రశ్నించారు. కర్షక్ విద్యాసంస్థల కుంభకోణం రైతుల బిడ్డల కోసం సేకరించిన 260 ఎకరాల భూమిని అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి దారదత్తం చేసి, ఆ భూములను బ్యాంకులో కుదవపెట్టి రూ. 7 కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. ఫోర్జరీ సంతకాలపై కోర్టు కేసులు ఉన్న విషయం గుర్తు చేశారు. జపాన్ పర్యటన మిస్టరీ: “మూడు నెలల క్రితం జపాన్ పర్యటన వెనుక అసలు కథ ఏంటి? అక్కడ ఏం చేశావో సెకండ్ ఎపిసోడ్‌లో నీ బండారం బయటపెడతాం” అని హెచ్చరించారు. రోడ్డు నిర్మాణం వెనుక కమీషన్లు: టేక్రియాల్ నుండి లింగాపూర్ 100 ఫీట్ల రోడ్డును ఎమ్మెల్యే కాకముందు అడ్డుకున్న వ్యక్తివి, ఇప్పుడు ముందుండి ఎందుకు వేయిస్తున్నావు? అందులో నీకు ఎంత ముట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వరుస మోసాలు - బెదిరింపులు ఎమ్మెల్యే తన సొంత మిత్రులను, వ్యాపార భాగస్వాములను కూడా వదలలేదని నాయకులు ఆరోపించారు. టీవీ కేబుల్ నెట్వర్క్ పేరుతో పార్టీ నాయకులను నట్టేట ముంచారని. అశోక్ నగర్ కాలనీకి చెందిన ఒక అమాయకుడి ఇంటి కాగితాలు బ్యాంకులో పెట్టి రూ. 20 లక్షల అప్పు చేసి, తీర్చలేక పారిపోయారని. అంతంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 146లో 1 ఎకరం 12 గుంటల భూమిని ‘రైస్ పుల్లింగ్’ పేరుతో నరసింహారెడ్డి అనే వ్యక్తిని మోసం చేసి కబ్జా చేశారని బాధితులు వాపోతున్నారని తెలిపారు. దమ్ముంటే సీఎస్ఐ గ్రౌండ్‌కు రా! ‘అధికారులకు నోటితో కాదు చేతితో పని చెప్తా అంటున్నావు. నాపై ప్రెస్ మీట్ పెడితే కొడతా అంటున్నావు దమ్ముంటే రా! ఎవరిని కొడతావో, ఎక్కడికి రమ్మంటావో చెప్పు మేము సిద్ధం” అంటూ కాంగ్రెస్ శ్రేణులు బహిరంగ సవాల్ విసిరారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలే నీ బట్టలు ఊడదీసే రోజు దగ్గరలోనే ఉందని, నిన్ను ఎర్రగడ్డకు తరలించే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు అంజద్, మాజీద్, లడ్డు, సిద్ధిక్, కళ్లెం సత్యం, యూనిస్, వాజీద్, అనంతరెడ్డి, గంప ప్రసాద్, జమీల్, విద్యార్థి నాయకులు సందీప్ చందు, తుడుము ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళ చిలుకూరి సుధా బాలకృష్ణ కు చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల హర్షం తెలిపిన బీసీ సంఘాలు

**-బీసీ మహిళకు చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బీసీ కుల, ఉద్యోగ, సంఘాల నాయకులు**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 17:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళ చిలుకూరి సుధ బాలకృష్ణను ఎన్నికచేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి మరియు కౌన్సిలర్లకు స్థానిక కాంగ్రెస్ నాయకులకు బీసీ కులాల తరపున, బిసి ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు



రేవంత్ రెడ్డి బీసీలకు 42శాతం సీట్లను ఇస్తామని ప్రకటించడం దానిని రాష్ట్రంలోనే కాకుండా మన మిర్యాలగూడ మున్సిపాలిటీలో జనరల్ లేడీ స్థానంలో బీసీ మహిళను ఎన్నిక చేయడం అంటే మామూలు విషయం కాదు, మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ బీసీలకు మున్సిపాలిటీ చైర్మన్ కల్పించాలన్న కృషి ఫలించటం బీసీలకు శుభపరిణామం, గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా బీసీల పట్ల గౌరవంతో మిర్యాలగూడలో బీసీకి అవకాశం కల్పించినందుకు సమస్త బీసీ కుల సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో చిలుకూరి బాలకృష్ణ మూడు దశాబ్దాలుగా వారు చేసిన సేవకు గుర్తింపుగా ఈ పదవి బాలు భార్య సుధకు ఇవ్వడం మా బీసీ లందరికీ సంతోషం. హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే కి మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్దే నా దేహంగా పనిచేస్తా...!

**మున్సిపల్ చైర్మన్ బుర్రకొమురయ్యగౌడ్**

తెలంగాణ పత్రిక

ఎమ్మెల్యేసహకారంతో ముందు తీసుకు వెళ్తా సమస్యల పరిష్కారానికికృషిచేస్తా”జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక: భూపాలపల్లి మున్సిపాలిటీ కి నూతన చైర్మన్ గా ఎన్నికైన బుర్ర కొమురయ్య గౌడ్ మంగళవారం వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరెండు కళ్ళలా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



వెనకబడిన పారిశ్రామిక ప్రాంతమైనభూపాలపల్లి నీ విస్తృతంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాల్సిఉందన్నారు. అలా కచ్చితంగా చేస్తానన్నారు. అందుకు అభివృద్ధి ప్రదాత భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహాయసహకారాలతోచెప్పి తనకు ఆయన ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ గా చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే తన కోట నుండి కేటాయించే నిధులతో 30 వార్డులుగల మున్సిపాలిటీ అభివృద్ధి చేయడంలో తన మార్కు చూపిస్తానని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ అభివృద్ధికి శాసనసభ్యులు రూ100 కోట్లు కేటాయించారని అందుకు చైర్మన్ ఎమ్మెల్యే ఎంత పెద్ద బాధ్యతను కల్పించిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిర్యాలగూడ 1వ వార్డు కౌన్సిలర్ గా గడ్డం దీపిక ప్రమాణస్వీకారం



మిర్యాలగూడ ప్రతినిది//ఫిబ్రవరి :(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డు కౌన్సిలర్ గా గడ్డం దీపిక గెలుపొందడం జరిగింది. ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో అమిత్ నారాయణ సమక్షంలో వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఈ యొక్క వార్డులో కౌన్సిలర్ గా గెలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# దొంగ సార దొంగ కట్టే అమ్ముకున్న షబ్బీర్ అలీ నాకు నీతులు చెప్తావా

**కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి**

తెలంగాణ పత్రిక

దొంగ సార దొంగ కట్టి అమ్ముకొని అక్రమంగా డబ్బులు సంపాదించి లీడర్ అయిన షబ్బీర్లు కి నన్ను తిట్టే అర్హత లేదు అని కామారెడ్డి శాసనసభ్యులు బిజెపి నాయకులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నేను గెలిచాననీ వీర్రా విగుతున్న ముసలి నక్క షబ్బీర్ ఆలీ. ప్రతి సారి నన్ను గెలుకుతున్నాడు. కొత్త మేకలకు అతని గురించి తెలువదు. నేను కూడా పాత బాకరనే. దొంగ సారా , దొంగ కట్టే అమ్ముకొనే టో డు మా నాన్న దగ్గర శిష్యరికం చేసిండు.1989 ల ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి వీడియోలు ఫోటోలు ఉన్నాయి.అప్పుడు నీ ఆస్తి ఎంత ఇప్పుడు నీ ఆస్తి ఎంత..5 ఫ్లోర్ లు కట్టాడు, ఫైర్ ఇంజన్ కూడా తిరుగదు. ఈయన నాయకుడు. దొర నవాబు, పక్కిరోడు. షబ్బీర్ అలీ.ఏ వారి దగ్గర ఎంత గోకినవో వాళ్ళకు తెలుసు. నీకు హిందీ తప్ప తెలుగు రాదు. కామారెడ్డి కి నీ దరిద్రం పోతలేదు. కామారెడ్డి లో నిన్ను 5 సార్లు ఓడగొట్టింది, నీకు దమ్ము ధైర్య ఉంటే ఉంటే రా గుడి, దర్గా, మసీదు లో నీ భార్య పిల్లలతో రా కుసుందం, నేను నా వాళ్ళతో వస్తా. అరోరా కాలేజీ కి గజం మా నాన్న అమ్మితే నేను



ఆరా గుండు కొట్టించుకొని, మీసం లేకుండా తిరుగుత. కామారెడ్డి కి పట్టిన శని షబ్బీర్ ఆలీ ఇంకా ఎన్ని సం,, ఉంటావ్ కామారెడ్డి లో కబ్జాలు చేసినావు. నువ్వు నీ తమ్ముడు. అన్నిటికి ఆధారాలు ఉన్నాయి. 26 ఎకరాలు రామారెడ్డి రాడ్ లో 7 ఎకరాలు బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నావ్. దేమే రాజిరెడ్డి, కేఆర్ రాజిరెడ్డి లుకామారెడ్డి లో ఎంతో సేవ చేశారువల్లన నిందించేది. నాదగ్గర ఎమ్మెల్సీ గా పోటీచేస్తే నా దగ్గర 5 లక్షలు తీసుకున్నావు నీతో ఉన్న వాళ్ళకు నువ్వు ఏం చేశావు బయట చెప్పుకో లేక పోతున్నారు. ముఖ్య మంత్రి దగ్గర నీ గురించి చెప్పిన దొంగవని దొంగ ను పక్కకు పెట్టమని ఎవరు చెప్పారు ఒక్క కార్య కర్త బాగు పడ్డాడాచెప్పమను.షాబాజ్ ఎవడు నీ నా ఎవడు.. సీఎంఆర్ఎఫ్కు డబ్బులు డిమాండ్ చేస్తాడు షాబాజ్ ఫోన్ పే లిస్ట్ తీస్తే అన్ని తెలుస్తాయి దొంగలు అందరూ నీతో నీచుట్టూ ఉన్నారు. టిఆర్ఎస్ వాళ్ళు మమ్మల్ని అడగలేదు అంటున్నారుమీ నాయకులను అడగండి వరదలప్పుడు నేను ప్రజలతో ఉన్నాను కండ్లు ఎక్కడ పోయినవిచూసుకోమీడియాను అడుగు. ఇందిరా చౌక్ లో ఆమె విగ్రహం పెట్టడానికి 20 లక్షలు వసూలు చేసినావు నేను తప్పు చెయ్యనిన్ను చేయ నియ్యను. నా దగ్గర తప్పు లేకుండా అరో పిస్తే ఇపులు సున్నం చేస్తా. కొట్టడం రాజకీయం , తిట్టడం రాజకీయం అయితే నేను చేస్తా. టిఆర్ఎస్ వాళ్లను అడగలేదు.అంటున్నారు గోవర్ధన్ ను, ముజీబ్ ను అడగండి. ఒక్క అధికారి తప్పు చేసిన, రాజకీయ నాయకులు తప్పు చేసిన అయితది...పోలీసులు నా బండి ఆపి చెక్ చేస్తారునేను ఎమ్మెల్యే నీ కొడుకు రేప్ కేసు తీస్తా, దొంగ సారా కేసు తీస్తా నన్ను ప్రజలు విస్మరిస్తారు ప్రజలు అంటే పోటీ కూడా చెయ్య..అంత అభిమానం ఉంది. ప్రజలు 16 మంది కి పట్టం కట్టింద్రు హిందువులు విడి వెనుక సంక నాకుకుంటా ఉంటున్నారు.. నామీద ప్రెస్ మీట్ లు పెడితే చూస్తా... మంచితనం ఉన్న ఏ పార్టీ నాయకుడు అయినా నా సోదరి , అన్న లు. కామారెడ్డి లో దొంగలు అందరూ ఒక్కటి అయ్యారు.

# కరీంనగర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

(కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఫిబ్రవరి-17

కరీంనగర్ తెలంగాణ చౌరస్తాలో బీఆర్ ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి 72వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీరామకృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడు కేసీఆర్ గారు జన్మదిన సందర్భంగా జిల్లా పార్టీ మరియు నగర పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కేసీఆర్ ఉద్యమ నాయకుడు,తెలంగాణ తెచ్చిన నాయకుడు,చరిత్రలో నిలిచిపోయిన నాయకుడు వారి జన్మదినాన్ని ఇవాళ పండుగ వాతావరణంలో కరీంనగర్ నగరంతో పాటు ఇతర జిల్లాలలో కూడా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజలు కేసీఆర్ గారి జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా



ఉంది.కేసీఆర్ మనకు తెలంగాణ ఇచ్చి నీళ్లు నిధులు నియమాకాలు,అనేక సంక్షేమ పథకాలు,రైతులకు వడ్డీలేని రుణాలు,వృద్ధాప్య పింఛన్లు,కళ్యాణ లక్ష్మి,ఆరోగ్యశ్రీ,గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్,సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అందించారు.కేసీఆర్ అందరికీ నాయకుడు ప్రజలందరూ మమేకమై ఈ రోజు కేసీఆర్ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున జరుపుకుంటున్నారు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో వందసంవత్సరాలు జన్మదినాలు జరుపుకోవాలని,తెలంగాణ ప్రజలు సుపరి పరిపాలన ఇచ్చినందుకు,మళ్లీ ముఖ్యమంత్రిగా ముందుకు రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.కేసీఆర్ గారు ప్రజలందరి ఆశీస్సులతో,అందరి దీవెనలతో గొప్పగా ఆరోగ్యంగా ఉండాలని మరొకసారి ముఖ్యమంత్రిగా పరిపాలించే అవకాశం వారికే ఉందంటూ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ తెచ్చుకున్నాం. భారత దేశంలోనే తెలంగాణ మొదటి రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నాం.ఈరోజు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథకంలో గాని,సంక్షేమ పథకంలో గాని దేశమే, ప్రపంచం తెలంగాణ వైపు చూసే విదంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరిచిన మహానాయకుడు, గొప్ప నాయకుడి కేసీఆర్ గారి జన్మదినం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేయడం చాలా సంతోషంగా ఉంది.కేసీఆర్ గారు,వారి కుటుంబం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాం. అనంతరం స్థానిక ప్రజలకు పూల మొక్కలను, స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు,బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీరామకృష్ణారావు,మరియు కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తన సహనం విధేయత పట్టం కట్టింది...!

**-మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాలశ్రీనివాస్**

**-ఎమ్మెల్యేగండ్ర నాకు అండగా నిలిచింది"**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక:

భూపాలపల్లి ఎమ్మెల్యే గశీండ్ర సత్యనారాయణ రావు పట్ల ఉన్నవిదేయత,పార్టీ పట్ల తీసుకునే శ్రద్ధ తనకివిధమైన పట్టం కట్టిశీచాయని భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ అన్నారు .ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అతిపేద దళిత బిడ్డనైన తనకీవిధమైన ఊహించనిగౌరవం దక్కిశీధన్నారు.అందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు




తెలిపారు.రెండు దశాబ్దాలుగా సాధారణ కార్యకర్తగా సత్తేన్నవేశీట నడిచినందుకు తన సేవ గుర్తించి ఆయనీవిధమైన అవకాశం కల్పించినందుకు శ్రీనివాస్ ధన్య వాదాలు తెలిపారు. పీపుల్స్ వార్ పార్టీ లో పని చేసిన తన రాజకీయ ప్రస్థానం ,2006 నుంచి 2012 వరకు భూపాలపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శిగా, అప్పటినుంచి 2018 దాకా మండల పార్టీకిమశీడల అధ్యక్షులుగా పని చేశానన్నారు. 2018 నుంచి ఇప్పటిదాకా డిసిసి ఉపాధ్యక్షులుగాపార్టీ అభివృద్ధికి పాటుపడ్డాన న్నారు. సత్తన్న ప్రోత్సాహంతో మునిసిపాలిటీ లో 15వ వార్డుకు తననుకౌన్సిలర్ గా గెలిపించిన వార్డు ప్రజలకు,వైస్ చైర్మన్ హోదా కల్పించిన గండ్ర కు అంబాల శ్రీనివాస్ ఈ సందర్భంగాప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు .

# చౌడెర్‌గూడ గ్రామంలో పుష్పాల అలంకరణ కార్యక్రమం

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామంలో పుష్పాల అలంకరణ కార్యక్రమం (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులు మంగళవారం నాడు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్.ఎం.సి.ఎస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పుష్పాల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ లింగం గారు, వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దల సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పుష్పాల అలంకరణలో ఉపయోగించే వివిధ పద్ధతులు, పుష్పాల ఎంపిక విధానం, రంగుల సమన్వయం, అలంకరణ శైలులపై వివరించారు. గృహ, కార్యాలయ మరియు ప్రత్యేక కార్యక్రమాల్లో పుష్పాల అలంకరణ ప్రాముఖ్యతను తెలియజేశారు. పుష్పాల అలంకరణ ద్వారా సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని, స్వయం ఉపాధి అవకాశాలు కూడా పొందవచ్చని తెలిపారు. గ్రామ మహిళలు మరియు యువత ఈ కార్యక్రమంపై ఆసక్తి చూపించి, అలంకరణ విధానాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ఇలాంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

జుక్కల్ ఆర్సి /తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17



నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో బాన్సువాడ మేజిస్ట్రేట్ టి. గోపాల్ తీర్పు వెలువరించారు. ఈ కేసులో గునుకుల సాయిలు, నిరుడి రాములు, చాకలి విజయ్ కుమార్‌లకు 15 రోజుల జైలు శిక్షతో పాటు రూ.5,000 చొప్పున జరిమానా విధించారు. పోలీసులు మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు.

# 20 న కామారెడ్డి జిల్లాకు వుడ్ కార్పోరేషన్ చైర్మన్ సభ్యుల రాక

**కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఫిబ్రవరి 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ హైదరాబాద్ సభ్య కార్యదర్శి, చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సబ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి లు ఈ నెల 20న కామారెడ్డి జిల్లాను సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ ఆహార భద్రత కింద అమలవుతున్న పథకాల పై క్షేత్ర పర్యటనలు నిర్వహించి, సంబంధిత పౌర సరఫరాల సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని, సందర్శన , సమీక్ష సమావేశం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐడిఓసి మీటింగ్ హాల్ లో మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




కామారెడ్డి ,ఫిబ్రవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు, జిల్లా ఉన్నత పాఠశాల లో రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.కె. మహమ్మద్ రఫీ, కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్.కెమహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. ఉదయ్ కుమార్ రాహ్ వీర్ స్కీమ్ గుడ్ సమారిటన్ చట్టం గురించి తెలిపారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

# మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా గుడిపాటి శిరీష నవీన్ ప్రమాణస్వీకారం


మిర్యాలగూడ ప్రతినిది//ఫిబ్రవరి :(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో 41 వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలిచి వైస్ చైర్మన్ గా ఎన్నికవ్వటం జరిగింది. ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో అమిత్ నారాయణ సమక్షంలో వారిని మున్సిపల్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఈ యొక్క పదవిని నాకు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ పార్టీ నాయకులకు కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయొక్క వార్డులో నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# సంగారెడ్డి ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ మీడియట్ పరీక్షలు

సంగారెడ్డి ఫిబ్రవరి 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద రామ్ తెలిపారు. ఈ పరీక్షలకు 35, 986 మంది విద్యార్థులు హాజరవుతారని, 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు, పరీక్షలు సీసీ కెమెరాలు పరివేక్షణలో నిర్వహించబడతాయని పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మునివేయాలని ఆదేశించారు. కట్టదిట్టమైన బందోబస్తు మధ్య ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు జరిపించాలని షెడ్యూల్ ప్రకారమే ఈనెల 25 నుంచి 18 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సకాలంలో అందరూ హాజరై పరీక్షలు రాయాలని విద్యార్థులు మంచి రిజల్ట్ తెచ్చుకొని మనిషిగా చదువుకొని పరీక్షలు బాగా రాసినట్లయితే ఎక్కువ పర్సంటేజీ తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

# ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీడీవో ప్రవీణ్ కుమార్




కామారెడ్డి ,ఫిబ్రవరి 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం దోమకొండ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఎస్ ఎస్ కె కేంద్రం, వై ఆర్ జి లింక్ వర్కర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో వార్డు సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో పలు ఆరోగ్య విషయాలపై ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవోప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఐసీటీసీ కౌన్సిలర్ మేక నాగరాజు, ఎస్ ఎస్ కే మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ లు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, హెచ్ బి ఎస్యూ+, హెచ్ సి వి, ఆర్ బి ఎస్, ఎం పి, డెంగ్యూ, చాతి సమస్యలు, టిబి లక్షణాలు, 1097 సేవల గురించి అవగాహన కల్పించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయా సేవలను వినియోగించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, టి ఓ టి లు అల్లాడి రమేష్, తిరుపతి, యాకూబ్, పి రమేష్, ఎస్ ఎస్ కె ఔట్రిచ్ వర్కర్లు కృష్ణమూర్తి, శ్వేత, లింక్ వర్కర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు
మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 17:(తెలంగాణ పత్రిక):-






బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తన తనయుడు నల్లమోతు సిద్దార్థ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి నల్లమోతు సిద్దార్థకు తినిపించారు. నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి
మంత్రి సీతక్క.

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) ఫిబ్రవరి 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి ,గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం, మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, తిప్పన విజయసింహా రెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 17:(తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కార్యసాధకుడు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అభివర్ణించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నిర్వర్తించిన కృషి చరిత్రాత్మకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాకుండా ప్రకటించని హామీలను కూడా ఒక్కోటి నెరవేరవేర్చిన మాహానేత కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన భారీ కేకును కట్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులంతా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని కేసీఆర్ పుట్టినరోజు ను వేడుకలా నిర్వహించుకున్నారు. అనంతరం శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహించిన రక్తదానం శిబిరాల్లో భాస్కర్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలకు అపూర్వ స్పందన లభించింది. సుమారు 50 మంది యువకులు మరియు పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రశంశ పత్రాలను అందజేసి, వారిని అభినందించారు. అనంతరం శెట్టిపాలెం గ్రామం నందు మొక్కలు నాటారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ మాదిరి దేశం కూడా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

-తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 17




మంగళవారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఏఎస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రివిజన్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ̄ర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు,తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఓటర్ల సౌలభ్యం కొరకు బుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 100 శాతం పూర్తయ్యేలా అధికారులందరు సమన్వయం తో పని చేసి ఈ ప్రక్రియను పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యే విధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన, నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు హకీమ్,తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# హెగ్డోల్లిలో నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

-డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో....

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 17.



నిజామాబాద్ జిల్లా, పోతంగల్ మండలంలోని హెగ్డోల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సీడ్ - పెట్టిలేజర్స్ డ్రీమ్ డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి-పొడి పద్ధతి తో (అవడ్ పైపు) నీటి యాజమాన్యం వంటి ఉపయోగాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.

**ఈ ఆధునిక పద్ధతుల ద్వారా:**

పెట్టుబడి భారం తగ్గడం
కూలీల ఖర్చు సుమారుగా ?8,000 వరకూ ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడం అవడ్(ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్) పద్ధతిలో నీటి వినియోగం నియంత్రణలో ఉండడం వంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. వాతావరణాన్నీ కాపాడడం, వరి పొలం లో విషవాయువులను తగ్గించడం. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఇందుధర్, శ్వేత మరియు ఏఈవో శంకర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు కావేరీ , అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్ ,లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.